రూపాయి పతనం..

## విలువ కోల్పోతున్న కరెన్సీ!





# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:18 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | శుక్రవారం11 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


మోదీ-జిన్‌పింగ్ ముఖాముఖి..

## రంగం సిద్ధమా?

సెప్టెంబర్ 12, 13న ఢిల్లీలో బ్రిక్స్ సదస్సు

మోదీ-జిన్‌పింగ్ ద్వైపాక్షిక భేటీకి అవకాశం

2020 గల్వాన్ తర్వాత ఇదే తొలి ముఖాముఖి చర్చ

అజిత్ దోవల్ ఇటీవల చైనాలో చర్చలు

సరిహద్దు, వాణిజ్యం, భద్రతపై చర్చకు అవకాశం




# ఫైళ్ల పెండింగ్‌కు చెక్..

పాలన వేగం పెరగాలి:

8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

కొత్త తరం నాయకత్వ పద్ధతులు అలవర్చుకోవాలని కలెక్టర్లకు సూచన

పరిపాలనలో ఏఐ, టెక్నాలజీ వినియోగంతో కచ్చితమైన ఫలితాలు సాధించాలని నిర్దేశం

అధికారులు, నేతలకు విశ్వసనీయతే అత్యంత ప్రధానం అన్న సీఎం

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆలోచనా విధానం మార్చుకోవాలని పిలుపు

అమరావతి: ఫైళ్లు పెండింగ్‌లో ఉంటే అభివృద్ధి, పాలన కూడా పెండింగ్‌లో ఉన్నట్టేనని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పాలనకు కొత్త దిశ.. అధికార యంత్రాంగంలో లీడర్‌షిప్ స్కిల్స్‌పై అమరావతిలో జరుగుతున్న 8వ కలెక్టర్ల సదస్సులో సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారు. అధికారులు, ఉద్యోగుల్లో నాయకత్వ పటిమ పెరిగితేనే ప్రజలకు పాలన మరింత వేగంగా, సమర్థంగా చేరుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో తొలిసారిగా లీడర్‌షిప్‌పై ప్రత్యేక సెషన్‌ను అజెండాలో చేర్చింది. వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలు, బెస్ట్ ప్రాక్టీసెస్‌ను క్షేత్రస్థాయిలో అమలుచేయడంలో నాయకత్వమే కీలకమని సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. గత ప్రభుత్వ మద్యం విధానం వివరాలు2లో..




నిమజ్జనాలపై తప్పుడు

## ప్రచారం నమ్మొద్దు



- గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా వ్యతిరేకం కాదన్న రంగనాథ్
- సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని వెల్లడి
- అన్ని చెరువులు, జలాశయాల్లో నిమజ్జనాలు యథావిధిగా సాగుతాయని స్పష్టీకరణ

సుప్రీంకోర్టులో రాజ్ కసిరెడ్డి,

## వాసుదేవరెడ్డికి షాక్!

మద్యం కుంభకోణం

తీవ్ర ఆర్థిక నేరమన్న సుప్రీంకోర్టు

ఈడీతో పాటు రాష్ట్ర విచారణ బృందాల దర్యాప్తు సమాంతరంగా సాగడంలో తప్పు లేదని వ్యాఖ్య

బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన ధర్మాసనం



ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, వాసుదేవరెడ్డిలకు వివరాలు2లో..

అసెంబ్లీ సాక్షిగా రేవంత్

## అబద్ధాలు: తీవ్ర ఆరోపణలు!

నకిలీ అకౌంట్లను నడిపేది కాంగ్రెస్ పార్టీ-సీఎంకు నోటీసు ఇస్తాం

హైదరాబాద్: ప్రజాసమస్యలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుఆరోపించారు. సమాధానం చెప్పలేక తమను సభ నుంచి సస్పెండ్ చేశారని ధ్వజమెత్తారు. 22ఏ పై రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రజా పోరాటాలు చేసిందని తెలిపారు. ప్రభుత్వాన్ని నిలదీసి బాధితులకు న్యాయం చేసేందుకు సిద్ధం కావాలని నేతలకు పిలుపునిచ్చారు. ఫీజు రీయిం బర్స్మెంట చేయకుండా 30 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఫైర్ అయ్యారు. ఉద్యోగాలు వచ్చినా సర్టిఫికెట్లు దొరక్క అవకాశాలు కోల్పోతున్నారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్ మెంట్ చేయనందున విదేశీ విద్య అవకాశాలు కోల్పోతున్నారని చెప్పారు. అన్ని ఆధారాలతో చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. చర్చలకు సిద్ధమైతే సెషన్ మొత్తం సస్పెన్షన్ దుర్మార్గం అన్నారు.




మహిళా ఎమ్మెల్యేలపై దాడిజరిగితే కప్పిపుచ్చుకునేందుకు తమపై కేసులు పెట్టారని తెలిపారు. మగ ఎమ్మెల్యేలు చుట్టూ మహిళా పోలీసులను, మహిళా వివరాలు2లో..

# 8 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..

- ఏపీలో వాతావరణం బీభత్సం!
- విశాఖ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ప్రభావం
- పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు
- చెట్ల కింద, హోర్డింగుల వద్ద ఉండవద్దని ప్రజలకు సూచన




# నాగబాబుకు కేబినెట్ హోదా.

- జీతభత్యాలు తెలిస్తే షాక్!
- ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబుకు కేబినెట్ హోదా
- జీతభత్యాలు, ఇతర సౌకర్యాలను ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు
- నెలకు రూ. 2 లక్షల జీతం.. రూ. 2.50 లక్షల అలవెన్సులు
- మొత్తం రూ. 4.50 లక్షల మేర ప్రయోజనాలు అందే అవకాశం






లాల్ మందిర్ టార్గెట్..

## ఎర్రకోట వద్ద పేలుడు!

ట్రాఫిక్, భద్రత కారణంగా చివరి నిమిషంలో ప్రణాళిక మార్పు

ఎన్ఐఏ చార్జిషీట్‌లో సంచలన విషయాలు వెల్లడి

ఆత్మాహుతి దాడిలో 11 మంది మృతి.. 29 మందికి గాయాలు




# ఉద్యోగులకు భారీ ఊరట..

ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో జేఏసీ చర్చలు

ఆరు డీఏలు త్వరలో ప్రకటిస్తామని సీఎం హామీ

పీఆర్‌సీ నివేదికను వెంటనే అందేలా చర్యలు

ఉద్యోగుల ఆర్థిక ఇబ్బందులను తెలియజేసిన నేతలు

ఉద్యోగుల పక్షాన ఉంటానని సీఎం హామీ

హైదరాబాద్:ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూ లంగా స్పందించారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతిని ధులు ప్రభుత్వ ఆహ్వానం మేరకు సీఎంను కలిసి తమ సమ స్యలను వివరించారు. క్షేత్రస్థాయిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, పెరుగుతున్న పని ఒత్తిడిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆరు డీఏలు పెండింగ్‌లో ఉండటంతో ఉద్యోగులకు జరుగుతున్న ఆర్థిక నష్టాన్ని వివరించారు.పీఆర్‌సీ కమిటీ నివేదిక వివరాలు2లో..



రోడ్డు పనుల్లో జాప్యంపై గడ్కరీ

## ఆగ్రహం.. ప్రారంభోత్సవానికి నో!

అక్టోబర్‌లో రోడ్డుమార్గంలో గోవాకు వెళ్లి పరిశీలిస్తానని వెల్లడి

ప్రాజెక్టుకు దాదాపు రూ.16 వేల కోట్ల ఖర్చు



### రూపాయి పతనం..
## విలువ కోల్పోతున్న కరెన్సీ!

ముంబై: గురువారం ప్రారంభ ట్రేడింగ్‌లో, బ్రెంట్ ముడి చమురు ధర 100 డాలర్ల మార్కును దాటడంతో భారత్ దిగుమతి వ్యయంపై ఆందోళనలు తీవ్రమయ్యాయి. దీనివల్ల అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 25 పైసలు తగ్గి 95.33కు చేరుకుంది. పెరిగిన ముడి చమురు ధరలు, నిరంతర డాలర్ డిమాండ్ కూడా పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయని ఫారెక్స్ వ్యాపారుల పేర్కొన్నారు. అంతర్-బ్యాంక్ విదేశీ మారకపు మార్కెట్‌లో, అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి 95.15 వద్ద ప్రారంభమై, ఆ తర్వాత బలహీనపడి 95.33 స్థాయికి చేరింది. తద్వారా తన మునుపటి ముగింపుతో పోలిస్తే 25 పైసల నష్టాన్ని నమోదు చేసింది. బుధవారం నాడు, అమెరికన్ కరెన్సీతో పోలిస్తే రూపాయి విలువ 34 పైసలు తగ్గి 95.08 వద్ద ముగిసింది.స్వల్ప లాభాల్లో స్టాట్ మార్కెట్లుఅటు దేశీయ మార్కెట్ సూచీలుస్వల్ప లాభాల్లో కొనసాగుతున్నాయి. ఉదయం 9.17 సమయంలో 16 పాయింట్ల లాభంలో సెన్సెక్స్ 15 పాయింట్లతో నిఫ్టీ-50 లాభంలో కొనసాగాయి.

### మోదీ-జిన్‌పింగ్ ముఖాముఖి.. రంగం సిద్ధమా?

: చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత్ పర్యటన విషయంలో కొనసాగుతోన్న సస్పెన్స్‌కు తెరపడింది. బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ఆయన భారత్‌కు రానున్నారు. ఈ విషయాన్ని చైనా ప్రభుత్వ రంగ మీడియా సంస్థ జిన్హువా వెల్లడించింది.దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఈ నెల 12, 13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరగనుంది ఈ సదస్సుకు మిగతా సభ్య దేశాల అగ్రనేతలు హాజరవుతుండగా.. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ రాకపై మాత్రం తొలి నుంచి సందిగ్ధతే నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే, తమకు కూడా ఎలాంటి అధికారిక సమాచారం లేదని అంతకుముందు చైనా విదేశాంగ శాఖ చెప్పడంతో.. అసలు జిన్‌పింగ్ బ్రిక్స్ సదస్సుకు వస్తారా? లేదా? అనే అంశంపై సందిగ్ధత నెలకొంది. చివరకు జిన్‌పింగ్ పర్యటనపై చైనా అధికారిక మీడియా నుంచి ప్రకటన వెలువడడం గమనార్హం. భారత్-చైనా మధ్య దశాబ్దాలుగా సరిహద్దు విభేదాలు నెలకొన్నాయి. 1962లో యుద్ధం వీటికి నాంది పలికిందని చెప్పొచ్చు. 2020లో గల్వాన్ ఘర్షణతో అవి మరింత తీవ్రరూపం దాల్చాయి. అయితే ఈ మధ్యకాలంలో రెండు దేశాలు కాస్త పట్టువిడుపులు ప్రదర్శిస్తున్నట్లు కనిపిస్తోంది. గతేడాది షాంఘై సహకార సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన సంగతి తెలిసిందే. ఇక ఈ బ్రిక్స్ సదస్సుకు ముందు మోదీ, జిన్‌పింగ్ ప్రత్యేకంగా భేటీ అయి ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాలం ఉన్నట్లు సమాచారం.

### సుప్రీంకోర్టులో రాజ్ కసిరెడ్డి,
## వాసుదేవరెడ్డికి షాక్!

మొదటి పేజి తరువాయి

సర్వోన్నత న్యాయస్థానంలో తీవ్ర విఘాతం ఎదురైంది. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వారు దాఖలు చేసిన పిటిషన్లను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నాయకత్వంలోని ధర్మాసనం కొట్టివేసింది. ఈ సందర్భంగా కేసు తీవ్రతను ప్రస్తావించిన సీజేఐ... ఇది తీవ్రమైన ఆర్థిక నేరమని వ్యాఖ్యానించారుఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నమోదు చేసిన ఆర్థిక అక్రమాల కేసుతో పాటు రాష్ట్ర పోలీసుల ప్రత్యేక విచారణ బృందాల (సిట్, సీఐడీ) దర్యాప్తు ఒకే సమయంలో సమాంతరంగా సాగడంలో తప్పులేదని కోర్టు తేల్చిచెప్పింది. నిందితులు ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్నారని న్యాయవాదులు తెలుపగా... ఈడీ కస్టడీ పూర్తయిన తక్షణమే సిట్ కస్టడీకి అప్పగించేలా ప్రొడక్షన్ వారెంట్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించింది.ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తోసిపుచ్చిన ధర్మాసనం... సిట్ విచారణ ప్రక్రియ ముగిసిన అనంతరం నిందితులు సంబంధిత కింది కోర్టులోనే రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. కేసుకు సంబంధించిన అంశాలు, మెరిట్స్ ఆధారంగా మాత్రమే ఆ బెయిల్ దరఖాస్తును కింది కోర్టు పరిశీలిస్తుందని స్పష్టం చేసింది.

## 8 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..



ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. రాగల మూడు గంటల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. విశాఖపట్నం, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.వాతావరణ మార్పుల నేపథ్యంలో ఈ జిల్లాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తన ప్రకటనలో పేర్కొంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే సమయంలో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని హెచ్చరించింది.ఈ సందర్భంగా ప్రజలకు కీలక సూచనలు చేసింది. వర్షం పడుతున్నప్పుడు ఎట్టిపరిస్థితుల్లోనూ చెట్ల కింద, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత గోడల వద్ద, పెద్ద హోర్డింగుల కింద నిలబడరాదని స్పష్టం చేసింది. ముఖ్యంగా పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు, పశువుల కాపరులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఆకస్మిక వర్షాలు, బలమైన గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు, తీగలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే సహాయక చర్యల కోసం అధికారులను సంప్రదించాలని తెలిపారు.

# ఫైళ్ల పెండింగ్‌కు చెక్..

మొదటి పేజి తరువాయి

అక్రమాలను కలెక్టర్ల సదస్సులో సీఎం లేవనెత్తారు. గత ప్రభుత్వం మార్కెట్‌లోకి తెచ్చిన జే బ్రాండ్ కల్తీ మద్యం వల్ల 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది ఆరోగ్యం దెబ్బతిందని ఆరోపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఆ కల్తీ మద్యం బ్రాండ్లన్నింటినీ రద్దు చేసి.. ఇప్పుడు పారదర్శకంగా, నాణ్యమైన మద్యం విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకుం టున్నామని స్పష్టంచేశారు. ప్రతి శాఖలో సంస్కరణలు తీసుకొచ్చామని, ఆర్థిక ప్రగతిని ప్రతి నెలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. 2022-23ను బేస్ ఇయర్‌గా తీసుకుంటే ప్రస్తుత ధరల ప్రకారం 13.44 శాతం వృద్ధి నమోదైందని, జీఎస్టీ వసూళ్లు గతేడాదితో పోలిస్తే రూ.25,450 కోట్లు పెరిగాయని వెల్లడించారు. వనరులు, టెక్నాలజీ ఉన్నా కొన్ని చోట్ల లోపం ఉందన్న సీఎం.. రియాక్టివ్ గవర్నెన్స్‌కు స్వస్తి చెప్పి ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించాలని అధికారులను ఆదేశించారు.ఫేక్ ప్రచారాలకు వేగంగా కౌంటర్ ఇవ్వాలి..ఫేక్ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ కుట్రలకు అధికారులు వేగంగా కౌంటర్ ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. డీఎస్సీ నియామకాల్లో ఎలాంటి తప్పు జరగలేదని, స్పోర్ట్స్ కోటాలో నిబంధనల ప్రకారమే ఉద్యోగాలు ఇచ్చామని తేల్చి చెప్పారు. దుష్ప్రచారాన్ని తిప్పికొట్టిన ఇద్దరు మహిళా అధికారులను అభినందించిన సీఎం.. సరైన సమయంలో స్పందించకపోతే ఆ నష్టం ప్రభుత్వానికే చుట్టుకుంటుందని హెచ్చరించారు. సమీక్షలకే పరిమితం కాకుండా ఫలితాలపై దృష్టి పెట్టాలని, ప్రతి జిల్లాలో 25 టాప్ ప్రాజెక్టులు, ప్రతి నియోజకవర్గంలో 10-15 ప్రాధాన్య ప్రాజెక్టులను గుర్తించి అభివృద్ధి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి రాజీ ఉండదని, సంక్షోభ సమయంలో కలెక్టర్ల నాయకత్వ సామర్థ్యం బయటపడాలని స్పష్టం చేశారు. 2027 నాటికి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలని, జిల్లాలను గ్రోత్ ఇంజిన్లుగా మార్చి ఆదాయం, సంపద పెంచేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం 13.44 శాతంగా ఉన్న వృద్ధిని 15 శాతానికి తీసుకెళ్లే లక్ష్యంతో బెస్ట్ ప్రాక్టీసెస్, కొత్త ఆలోచనలు, వేగవంతమైన పాలనతో ముందుకెళ్లాలని సూచించారు. రివ్యూల నుంచి రిజల్ట్స్ వైపు మారి.. వన్ స్టేట్- వన్ మిషన్- వన్ ఎయిమ్.. అనేదే స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యమని చంద్రబాబు తేల్చి చెప్పారు ఇగోలు పక్కన పెట్టండి..ఇగోలు పక్కనపెట్టి ప్రజా సేవకులుగా పనిచేద్దామంటూ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 27 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టి, సంక్షేమానికి రూ.1.40 లక్షల కోట్లు, అభివృద్ధికి రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. హంద్రీనీవా, వెలిగొండ ఫేజ్-1, పోలవరం ఎడమ కాలువ, భోగాపురం విమానాశ్రయం వంటి కీలక ప్రాజెక్టులు పూర్తి చేశామని, పోలవరాన్ని 2027 మార్చి నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. నీటి భద్రత, సాగునీటి రంగంలో చేస్తున్న కృషికి 'వాటర్‌మ్యాన్'గా గుర్తింపు రావడం సంతోషంగా ఉందన్న సీఎం.. రాష్ట్ర ప్రగతి వెనుక మంత్రులు, అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషి ఉందని స్పష్టం చేశారు.

## నిమజ్జనాలపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు

హైదరాబాద్ మహానగరంలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై సోషల్ మీడియాలో వస్తున్న ఊహాగానాలు, వ్యతిరేక ప్రచారాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి హైడ్రా ఎప్పుడూ వ్యతిరేకం కాదని, తాము పునరుద్ధరణ పనులు చేపడుతున్న చెరువుల వద్ద నిమజ్జనాలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని ఆయన ఫుల్ క్లారిటీ ఇచ్చారు. అసత్య చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నోటిఫై చేసిన నాలుగైదు సున్నితమైన చెరువుల వద్ద మాత్రమే ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. దేశంలోనే ప్రప్రథమంగా బయోడైవర్సిటీగా గుర్తించిన అమీన్‌పూర్ చెరువు, నేచురల్ వెట్‌ల్యాండ్‌గా రక్షణ పొందిన కాప్రా చెరువులు ఇందులో ఉన్నాయని గుర్తు చేశారు. కాప్రా చెరువులో ప్రస్తుతం నీరు లేనందున అక్కడ ఎవరూ సమస్యలు సృష్టించవద్దని కోరారు.నగరంలోని మిగిలిన అన్ని చెరువులు, జలాశయాల్లో వినాయక నిమజ్జనాలు ఎప్పటిలాగే యథావిధిగా సాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాన నీటి వన రులు, చెరువుల పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు, భక్తు లు, ఉత్సవ కమిటీలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు విస్తృతంగా 'బేబీ పాండ్స్' ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైడ్రా సుందరీకరిస్తున్న చెరువుల వద్ద ఎటువంటి నిషేధాలు లేవని, వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, పర్యావరణ హితంగా నిర్వహించుకునేలా భాగ్యనగర ప్రజలు, ఉత్సవ సమితి ప్రతినిధులు సహకరించాలని కోరారు.

## అసెంబ్లీ సాక్షిగా రేవంత్ అబద్ధాలు: తీవ్ర ఆరోపణలు!

మొదటి పేజి తరువాయి

ఎమ్మెల్యేల చుట్టూ మగ పోలీసులను పెట్టారని విమర్శించారు. తమను నిర్బంధించే ప్రయత్నం చేసి తమపైనే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక అన్ని అంశాలపై విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నేతలఅవినీతి, అక్రమ కేసులు పెట్టిన అధికారులపైనా విచారణ చేస్తామన్నారు. సమస్యలపై చర్చ జరగకుండా సీఎం రేవంత్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విపక్షాలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహిళా ఎమ్మెల్యేలపై దాడి జరిగితే వారికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నారుప్రతిపక్షంగా బీఆర్ఎస్ కు మైకు ఇవ్వకపోవడం ప్రజాపక్షం కాదు..ఏకపక్షం అన్న హరీశ్ రావు శాసనసభలో తమ గొంతు కాదు.. ప్రజల గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. సస్పెండ్ చేసిన మా పోరాటం కొనసాగుతోందని హరీశ్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నకిలీ అకౌంట్ల నుంచే ఫేక్ పోస్టులు పెట్టించి, వాటి ఆధారంగా అసెంబ్లీలో రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడిండని హరీశ్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ నడిపే ఫేక్ అకౌంట్లపై అసెంబ్లీలో సీఎం మాట్లాడడం దౌర్భాగ్య పరిస్థితి అన్నారు.

# నాగబాబుకు కేబినెట్ హోదా.

ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రరావు (నాగబాబు)కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన జీతభత్యాలు, వ్యక్తిగత సిబ్బంది నియామకం, ఇతర ప్రయోజనాలను ఖరారు చేస్తూ పర్యావరణ, అటవీశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల కాపీలను ఆర్థిక శాఖ సహా సంబంధిత శాఖలకు పంపింది.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో, కేబినెట్ హోదా పొందిన వారికి వర్తించే ప్రయోజనాలకు సంబంధించి 2025 జనవరి 10న విడుదల చేసిన జీవో నంబర్ 7ను ప్రస్తావించారు. ఈ జీవో ప్రకారం కేబినెట్ హోదాలో ఉన్న వారికి నెలకు రూ. 2 లక్షల జీతం చెల్లిస్తారు. దీనికి అదనంగా, కార్యాలయ ఫర్నీచర్ ఏర్పాటు, వ్యక్తిగత సహాయ సిబ్బంది అలవెన్సులు, ఇతర సౌకర్యాల కల్పన కోసం వన్‌టైం గ్రాంట్‌గా మరో రూ. 2.50 లక్షలు అందిస్తారు. దీంతో జీతం, అలవెన్సులు అన్నీ కలిపి నెలకు మొత్తం రూ. 4.50 లక్షల వరకు ప్రయోజనాలు అందనున్నాయి. నాగబాబుకు కూడా ఇదే ప్యాకేజీ వర్తిస్తుందని స్పష్టమవుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే పలువురిని కేబినెట్ హోదాలో నియమించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్‌గా నియమితులైన పెందుర్తి వెంకటేశ్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్‌లకు కేబినెట్ హోదా ఉంది. వీరితో పాటు ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు, ప్రకృతి వైద్య నిపుణుడు మంతెన సత్యనారాయణ రాజు, మాజీ కార్టూనిస్ట్ పోచంపల్లి శ్రీధర్ రావులకు కూడా ప్రభుత్వం కేబినెట్ హోదా కల్పించింది. ఇప్పుడు ఈ జాబితాలో నాగబాబు కూడా చేరారు.

## లాల్ మందిర్ టార్గెట్.. ఎర్రకోట వద్ద పేలుడు!

దేశ రాజధాని ఢిల్లీని 2025లో కుదిపేసిన ఎర్రకోట సమీపంలోని బాంబు పేలుడు ఘటనలో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) సంచలన విషయాలను వెల్లడించింది. ఆ దాడిలో ఎర్రకోట అసలు లక్ష్యం కాదని, తీవ్రవాదులు మరొక ప్రదేశాన్ని టార్గెట్ చేశారని తన చార్జిషీట్‌లో పేర్కొంది. కేవలం ట్రాఫిక్ రద్దీ, కట్టుదిట్టమైన భద్రత కారణంగానే ఉగ్రవాదులు తమ ప్రణాళికను చివరి నిమిషంలో మార్చుకున్నారని తెలిపింది.అసలు లక్ష్యం లాల్ మంది2025 నవంబర్ 10న జరిగిన ఈ ఘటనపై లోతైన దర్యాప్తు జరిపిన ఎన్ఐఏ, కీలక ఆధారాలను కోర్టుకు సమర్పించింది. దాని ప్రకారం, ఉగ్రవాదుల అసలు లక్ష్యం చాందినీ చౌక్‌లోని ప్రసిద్ధ లాల్ మందిర్ (జైన దేవాలయం). పేలుడు పదార్థాలతో నింపిన వాహనాన్ని మొదట అక్కడికే తీసుకెళ్లారు. సాయంత్రం 6:37 గంటల సమయంలో వాహనం డ్రైవర్ లాల్ మందిర్ సమీపంలో వాహనాన్ని నిలిపేందుకు ప్రయత్నించినట్లు సీసీటీవీ ఫుటేజీలో స్పష్టంగా రికార్డయింది. అయితే, ఆ సమయంలో ఆ ప్రాంతంలో విపరీతమైన రద్దీ ఉండటం, పోలీసుల భద్రత ఎక్కువగా ఉండటంతో వారి ప్లాన్ అమలు కాలేదు.ఎర్రకోట వద్ద ఆత్మాహుతి దాఅసలు లక్ష్యం వద్ద దాడి సాధ్యపడకపోవడంతో డ్రైవర్ వాహనాన్ని చారిత్రక ఎర్రకోట వైపు మళ్లించాడు. సుమారు 13 నిమిషాల తర్వాత సాయంత్రం 6:50 గంటలకు, ఎర్రకోటలోని గేట్ నంబర్ 4 సమీపంలో వాహనాన్ని పేల్చివేశాడు. ఈ భయానక ఆత్మాహుతి దాడిలో 11 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోగా, మరో 29 మంది తీవ్రంగా గాయపడ్డారు.డీఎన్ఏ ఆధారాలతో గుర్తింపఘటనా స్థలంలో లభించిన ఫోరెన్సిక్, డీఎన్ఏ ఆధారాలు ఈ కేసు దర్యాప్తులో కీలకంగా మారాయి. ఈ ఆధారాలను విశ్లేషించడం ద్వారా వాహనంలో ఉన్న ఆత్మాహుతి దళ సభ్యుడిని గుర్తించినట్లు ఎన్ఐఏ తన చార్జిషీట్‌లో పొందుపరిచింది. సీసీటీవీ ఫుటేజీ, శాస్త్రీయ ఆధారాలు ఈ ఉగ్రకుట్రను ఛేదించడంలో దర్యాప్తు సంస్థకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. ఈ చార్జిషీట్ ప్రస్తుతం కొనసాగుతున్న విస్తృత దర్యాప్తులో ఒక భాగం మాత్రమేనని, దాడి వెనుక ఉన్న పెద్ద కుట్రను ఛేదించే పనిలో ఉన్నామని అధికారులు తెలిపారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీతో పాటు దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో భద్రతను గణనీయంగా కట్టుదిట్టం చేశారు. కేవలం ట్రాఫిక్ కారణంగా ఒక ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెను ప్రమాదం నుంచి బయటపడటం గమనార్హం.

## ఉద్యోగులకు భారీ ఊరట..

మొదటి పేజి తరువాయి


ఆలస్యం కావడంతో ఉద్యోగుల్లో నెలకొన్న ఆందోళనను కూడా జేఏసీ నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగ సంఘాల నాయకులపై పెరుగుతున్న ఒత్తిడి గురించి కూడా వివరించారు. సమస్యలపై సుదీర్ఘంగా చర్చించిన సీఎం.. తాను ఎప్పుడూ ఉద్యోగుల పక్షానే ఉంటానని హామీ ఇచ్చినట్లు 'తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్' (టీఆర్ఈఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు కె. గౌతమ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి రమణ్ రెడ్డి తెలిపారు.ఆరు డీఏలపై త్వరలోనే ప్రకటన చేస్తామని సీఎం చెప్పినట్లు వారు వెల్లడించారు. పీఆర్సీ కమిటీ నివేదిక కూడా వెంటనే తనకు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటానని సీఎం స్పష్టం చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.సీఎం సానుకూలంగా స్పందించి హామీలు ఇవ్వడంపై టీఆర్ఈఎస్ఏ రాష్ట్ర నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని నేతలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో టీఆర్ఈఎస్ఏ గౌరవాధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి ఉన్నారు.

### రోడ్డు పనుల్లో జాప్యంపై గడ్కరీ ఆగ్రహం..
### ప్రారంభోత్సవానికి నో!

ముంబై-గోవా హైవే విస్తరణ పనులు ఏళ్ల తరబడి సాగుతుండటంపై కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు 15 ఏళ్లుగా పూర్తికాని ఈ ప్రాజెక్టు విషయంలో తనకు సిగ్గుగా ఉందని అన్నారు. పనులు పూర్తయినా ప్రారంభోత్సవానికి తాను రానని స్పష్టం చేశారు. బదులుగా అక్టోబర్‌లో ముంబై నుంచి గోవాకు రోడ్డుమార్గంలో ప్రయాణించి పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తానన్నారుపనాజీ సమీపంలోని పోర్వోరిమ్‌లో కొత్తగా నిర్మించిన ఆరు వరుసల ఎలివేటెడ్ రోడ్డు కారిడార్‌ను ప్రారంభించిన సందర్భంగా గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్‌లో ముంబై విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి గోవా వరకు రోడ్డుమార్గంలో వెళ్తానని చెప్పారు. ప్రయాణికులకు రహదారి నిజంగా ఎంత సౌకర్యంగా మారిందో స్వయంగా చూస్తానన్నారు. పనుల్లో జాప్యానికి, నాణ్యత లోపాలకు కారణమైన కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్ చేయడంతో పాటు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడంలో వెనుకడుగు వేయబోనని స్పష్టం చేశారు.15 ఏళ్లుగా సాగుతున్న పనుల ముంబై-గోవా హైవే విస్తరణ పనులు 2011లో మొదలయ్యాయి. పాత రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలకు విస్తరించి, ముంబై-గోవా ప్రయాణ సమయాన్ని దాదాపు 12 గంటల నుంచి ఆరు గంటలకు తగ్గించాలన్నది లక్ష్యం. 2016కే పనులు పూర్తికావాల్సి ఉన్నా.. పలుమార్లు గడువులు మారాయి. 485 కిలోమీటర్ల పనుల్లో 465 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా పూర్తయ్యాయని ఫిబ్రవరిలో కేంద్రం పార్లమెంటుకు తెలిపింది. మిగిలిన 20 కిలోమీటర్ల పనులకు జూన్ 2026 గడువు పెట్టినా అది కూడా దాటిపోయింది. ప్రస్తుతం పనులు 93-94 శాతం పూర్తయినట్లు గడ్కరీ చెబుతున్నారు.రూ.16 వేల కోట్ల ఖర్చు.. ఇంకా ఇబ్బందులఈ ప్రాజెక్టుకు ఇప్పటివరకు దాదాపు రూ.16 వేల కోట్లు ఖర్చయ్యాయి. భూసేకరణ, పర్యావరణ అనుమతులు, కాంట్రాక్టర్ల వైఫల్యం, పనుల నెమ్మదితనం వంటివి జాప్యానికి కారణాలుగా ప్రభుత్వం చెబుతోంది. మరోవైపు ఇటీవల నిర్మించిన కొన్ని రహదారి భాగాల్లో వర్షాలకు గుంతలు ఏర్పడటంతో

### కాకినాడ జిల్లాలో పులి సంచారం..
## రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్

**ప్రజల భద్రతతో పాటు పులికి హాని జరగకుండా చూడాలని స్పష్టీకరణ**



కాకినాడ జిల్లా:పులి సంచారం స్థానికంగా ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం ధారపల్లి సమీపంలోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో పులి తిరుగుతున్న సమాచారంతో ఆయన అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులి కదలికలు, ప్రస్తుత పరిస్థితి, దానిని పట్టుకునేందుకు అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారుపులి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అటవీ శాఖ, ప్రత్యేక 'హనుమాన్' బృందాలు నిరంతర నిఘా కొనసాగించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. పులి జనావాసాల్లోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో అటవీ, పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాపిడ్ రెస్పాన్స్ బృందాలను సర్వసన్నద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ, వారికి భద్రతపై భరోసా కల్పించాలని అధికారులకు తెలిపారు. "ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అదే సమయంలో, పులికి ఎలాంటి హాని కలగకుండా చూడటం కూడా మన బాధ్యత" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,సెప్టెంబర్,11, 2026

www.trinetnews.com

## సికింద్రాబాద్ జిల్లా మెట్టుగూడ రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో.వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి ప్రజల హక్కుల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయమని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ గారు వర్ధంతి సందర్బంగా పూల మాల వేసి నీవార్దులు అరిపించారు.

సామాజిక, ఆర్థిక ఋణచివేతకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ ధైర్యంగా నిలబడి, పేదలు మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారు. భూస్వామ్య దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన ఆమె పోరాట స్ఫూర్తి తెలంగాణ ప్రజలకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుంది.

చాకలి ఐలమ్మ జీవితం మహిళా ధైర్యానికి, ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయం కోసం పోరాడే సంకల్పానికి ప్రతీక. ఆమె ఆశయాలను నేటి తరం ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పిస్తూ, ఆమె సేవలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు

.జై చాకలి ఐలమ్మ!జై తెలంగాణ!

## నిర్మల్ స్పెషల్ సబ్‌జైల్‌లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డా. జిలిజానకి షర్మిల, ఐపీఎస్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

నిర్మల్ స్పెషల్ సబ్‌జైల్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ సందర్శించి జైలు భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.స్పెషల్ సబ్‌జైలుకు చేరుకున్న జిల్లా ఎస్పీకి సబ్‌జైలు సూపరింటెండెంట్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం జైలు ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ కెమెరాల పనితీరు, ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాలను ఎస్పీ పరిశీలించారు.జైలు భద్రతా ఏర్పాట్లు నిబంధనల ప్రకారం ఉన్నాయా, భద్రతా సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహిస్తున్నారా, జైలు పరిసరాల్లో పర్యవేక్షణ ఎలా ఉంది అనే అంశాలను ఎస్పీ పరిశీలించారు. అలాగే ఖైదీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, వారికి అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు.

జైలు భద్రత విషయంలో ఎలాంటి లోపాలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. స్పెషల్ సబ్‌జైల్‌లో భద్రత, నిర్వహణలో సిబ్బంది చేస్తున్న కృషిని జిల్లా ఎస్పీ అభినందించారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ కృష్ణ, ఏఆర్ ఆర్ఐ రామ్‌నిరంజన్, జైలర్ సూర్యప్రకాశ్ రెడ్డి, హెడ్ వార్డెన్, జైలు గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాబితాపూర్ ప్రభుత్వ పాఠశాలలో కాళోజి నారాయణ రావు జయంతి తెలంగాణ భాషా దినోత్సవ వేడుకాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:



జగిత్యాల జిల్లా ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ జాబితా పూర్ లో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు

తెలుగు ఉపాధ్యాయుడైన భారతాల రాజ సాగర్ ప్రతి తరగతిలో మంచి హ్యాండ్ రైటింగ్ పోటీలు నిర్వహించారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు తెలుగు లోని ప్రశ్నలతో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకుబహుమతులుఇచ్చి,వారినిప్రోత్సహించారు.

తర్వాత తెలుగు లోని ప్రముఖ గ్రంథాలను పరిచయం చేయడం జరిగింది. మత గ్రంథలు, రామాయణం, భారతం, భాగవతం, హనుమాన్ చాలీసా, శతకాలు మొదలగు గ్రంథాలను విద్యార్థుల చేత పరిచయం చేయడం జరిగింది.ఇందులో 9 వ, 10 వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. వీరిని ప్రధాన ఉపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు

ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మన మాతృ భాషను మరచిపోవద్దని, ఎక్కడికి వెళ్లిన మనం తెలుగువారమని గర్వశీగా చెప్పుకోవాలని అన్నారు. రామాయణ, భారత, భాగవత కథల లోని నీతిని తెలుసుకొని ఆచరించాలని అన్నారు.

ఈ కార్యక్రమం లో శేషా చలపతి, ఆత్మ చరణ్ రావు, అమరేశ్వరి, రవి, రాజు, సరిత, అంజలి ఇతర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## సుద్ధ పెల్లి తెలుగు ఉపాధ్యాయయుడు ముత్యంపేట గంగాధర్ కు కాలోజీ నారాయణరావు పురస్కారం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ఈరోజు పెన్షనర్ భవన్ లో కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల వారైన గుండేటి రాజు , ఈతబాయి కవి, రచయిత, ఉపాధ్యాయులు ముత్యంపేట గంగాధర్ కి కాళోజీ నారాయణరావు పురస్కారం ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం వీరు జెడ్పిహెచ్ఎస్ సుద్దపెల్లిలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు

ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌరవ సంఘనభట్ల దినేష్ మరియు తెలుగు భాషా ఫోరం జగిత్యాల జిల్లా బాధ్యులు బి శేషగిరి చందా సత్యనారాయణ , అన్వారంభట్ల సూర్యనారాయణ , డాక్టర్ శ్రీనివాస్ , కవిత ,మద్దెల సరోజన గ,విష్ణువర్ధన్ రెడ్డి , సత్యనారాయణ వల్లంపట్ల గిరీష్ కుమార్ , జన్మంచి చంద్ర శేఖర్ గారు మరియు తెలుగు పండిత మిత్రులు పాల్గొని శ్రీ గంగాధర్ ని ఘనంగా సన్మానించడం జరిగింది.

జిల్లాలోని తెలుగు ఉపాధ్యాయులు వారిని అభినందిశీచారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రీహిత రాయికల్ గ్రామానికి చెందిన డా. పడాల తిరుపతికి ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ప్రత్యేక అభినందనలు

కరీంనగర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (ఆటోనమస్), కరీంనగర్‌లోని బాటనీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన డా. పడాల తిరుపతిని ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ ప్రత్యేకంగా పాల్గొని డా. పడాల తిరుపతిని ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం ఆయన బోధనా ప్రతిభ, పరిశోధనా నిబద్ధతకు నిదర్శనమని, ఈ పురస్కారం విద్యార్థులకు మరియు యువ అధ్యాపకులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

అదేవిధంగా శాతవాహన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సంతోష్ కుమార్, ఓఎస్డీ ప్రొఫెసర్ హరికాంత్, ప్రొఫెసర్ .సరసిజా కూడా డా. పడాల తిరుపతిని ప్రత్యేకంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, కరీంనగర్ బాటనీ విభాగాధిపతి మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ కూడా డా. పడాల తిరుపతిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.



గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ (ఆటోనమస్), కరీంనగర్ లైఫ్ సైన్సెస్ విభాగాధిపతి మరియు అకడమిక్ కోఆర్డినేటర్ డా. నల్లా మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డా. విద్య, నారాయణ, డా. ఆర్. దేవేందర్, రావళి, ప్రియాంక, యాకంబరం, రమ్య, మౌనిక, డా. అంది బుంగా తిరుపతి తదితర అధ్యాపకులు పాల్గొని అభినందనలు తెలిపారు. విద్యార్థులు కూడా కార్యక్రమంలో పాల్గొని డా. పడాల తిరుపతికి శుభాకాంక్షలు అందజేశారు.

ఈ సందర్భంగా డా. పడాల తిరుపతి మాట్లాడుతూ తనకు లభించిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని పురస్కరించుకుని శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి, రిజిస్ట్రార్, ఓఎస్డీ,





వివిధ కళాశాలల అధ్యాపకులు మరియు విద్యార్థులు ప్రత్యేకంగా సన్మానించడం తనకు ఎంతో ఆనందాన్ని, మరింత బాధ్యతను కలిగించిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల విద్యా ప్రగతి, పరిశోధన మరియు సమాజ సేవకు మరింత అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సౌదీ అరేబియా లో పనిచేస్తున్న భారతీయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సౌదీలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ కు వినతిపత్రాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

సౌదీ అరేబియా రియాద్ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాలు, పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖల సహాయ మంత్రి శ్రీ కీర్తి వర్ధన్‌సింగ్‌సౌదీ అరేబియా పర్యటన విజయవంతంగా ముగిసింది. భారత రాయబార కార్యాలయం, స్టీరింగ్ కమిటీ సభ్యులు, వివిధ రాష్ట్రాలకు చెందిన భారతీయ సమాజ ప్రతినిధులు, కమ్యూనిటీ నాయకులు మరియు సౌదీ అరేబియాలోని వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న భారతీయుల సమన్వయం, సహకారంతో సాంస్కృతిక కార్యక్రమాలు సజావుగా నిర్వహించబడ్డాయి.

కేంద్ర మంత్రి కార్యక్రమాలను సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత భారత రాయబార కార్యాలయ అధికారులు మరియు స్టీరింగ్ కమిటీ సభ్యుల సమన్వయంతో చేపట్టి, ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయులు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలు, సవాళ్లు మరియు ఇతర ముఖ్యమైన అంశాలను నేరుగా మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లే అవకాశం లభించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

భారతీయ సమాజం తరఫున ప్రస్తావించిన ముఖ్యమైన అంశాలు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల్లో మరిన్ని విమానాశ్రయాల అవసరం విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు ప్రయాణ సౌకర్యం మరియు కనెక్టివిటీ మరింత మెరుగుపడేందుకు సహాయం చేయాలనీ, దమ్మామ్‌లో భారత కాన్సులేట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం సౌదీ అరేబియాలోని తూర్పు ప్రాంతంలో పెద్ద సంఖ్యలో నివసిస్తున్న భారతీయులకు కాన్సులర్ సేవలు మరింత సులభంగా, అందుబాటులో ఉండేందుకు, వి ఫ్ యస్ అపాయింట్‌మెంట్ల కోసం ఎక్కువ సమయం వేచి ఉండాల్సి రావడం వీసా మరియు ఇతర సంబంధిత సేవలను పొందే వారికి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాల్సిన అవసరం ఉందని, పాస్‌పోర్ట్ పోలీస్ వెరిఫికేషన్‌లో జాప్యం దీనివల్ల దరఖాస్తుదారులు మరియు వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు, భారతీయ విద్యార్థులకు ఎన్ సి ఈ ఆర్ టి పాఠ్యపుస్తకాల అందుబాటులో జాప్యం సౌదీ అరేబియాలో చదువుతున్న భారతీయ విద్యార్థులకు పుస్తకాలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం, ఇంజినీర్లు మరియు వైద్యుల విద్యార్హతలు, పరీక్షలు మరియు డిగ్రీల గుర్తింపు సౌదీ కౌన్సిల్ ఆఫ్ ఇంజినీర్స్ సౌదీ కమిషన్ ఫర్ హెల్త్ స్పెషాలిటీస్ నిర్దేశించే పరీక్షలు, డిగ్రీ మరియు ఇతర అర్హతలకు సంబంధించి భారతీయ నిపుణులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భారతీయ సమాజ ప్రతినిధులు ఈ అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు మరియు సహకారం అందించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని




భారత రాయబార కార్యాలయ స్టీరింగ్ కమిటీ సభ్యులు కోరడం జరిగింది.

ఈ కార్యక్రమానికి భారత రాయబార కార్యాలయ అధికారులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు, వివిధ భారత రాష్ట్రాల కమ్యూనిటీ ప్రతినిధులు, కమ్యూనిటీ నాయకులు మరియు సౌదీ అరేబియాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భారతీయులు హాజరయ్యారు.

వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలు మరియు కమ్యూనిటీ సంస్థలకు చెందిన భారతీయులు ఒకే వేదికపైకి వచ్చి తమ సమస్యలను సమిష్టిగా ప్రస్తావించడం పట్ల విశేషంగా ప్రశంసలు వ్యక్తమయ్యాయి. ఈ కార్యక్రమం భారతీయ సమాజంలోని ఐక్యత, సమన్వయం, సహకారం మరియు సమిష్టి ప్రాతినిధ్యానికి ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. భారతీయ సమాజ సభ్యులు తమ సమస్యలను స్వయంగా వినేందుకు సమయం కేటాయించి, వారి సమస్యలను తెలుసుకున్న కేంద్ర మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రస్తావించిన అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని, ఈ పర్యటన ద్వారా సౌదీ అరేబియాలోని భారతీయుల సంక్షేమానికి మరింత మద్దతు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి పర్యటన మరియు భారతీయ సమాజంతో జరిగిన పరస్పర సమావేశం భారత ప్రభుత్వం మరియు సౌదీ అరేబియాలోని భారతీయ సమాజం మధ్య మరింత మెరుగైన కమ్యూనికేషన్ మరియు సమన్వయానికి ఒక విలువైన వేదికగా నిలిచింది. అలాగే, సౌదీ అరేబియాలో నివసిస్తున్న భారతీయుల సంక్షేమం మరియు ప్రయోజనాల కోసం భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సమిష్టి సహకారం కొనసాగాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పింది.

## దళితుల ఆత్మగౌరవాన్ని అవమానిస్తే సహించేది లేదు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద పసుపు నీళ్లతో శుద్ధి చేయడంపై కాంగ్రెస్ భగ్గుమందిమద్దుల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎండపల్లి మండల కాంగ్రెస్ నిరసన

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

జగిత్యాల జిల్లా ఎండపల్లిదళిత నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలునిరసన కార్యక్రమానికి వెళ్లిన సందర్భంలో వారిని అవమానించే విధంగా కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజారంపల్లి గ్రామం వివేకానంద విగ్రహం కూడలి వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని భారాస నాయకుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ముద్దుల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ లో ఒక దళితుడిని అధ్యక్ష అని పిలవడం ఇష్టం లేక ప్రతిపక్ష నాయకుడు అసెంబ్లీ కి రావడం లేదు అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సాటి దళితులను భారాసనాయకులు చేస్తున్న అరాచకాలకు ఈశ్వర్ కూడా ఖండించకపోవడం వల్ల దళితులకు తీరని అన్యాయశీ చేస్తున్నారని ,దళిత నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి వెళితే వారిని అవమానించేలా ఫామ్‌హౌస్‌ను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే చర్యగా కాంగ్రెస్ నాయకులు అభివర్ణించారు.

దళితుల ఆత్మగౌరవాన్ని అవమానిస్తే చూస్తూ ఊరుకోం.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే



హక్కును ఎవరూ అడ్డుకోలేరు అని కాంగ్రెస్ నాయకులుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు

భారాస నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. దళితులు, పేదలు, అణగారిన వర్గాల గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి , మండల అధ్యక్షులు గెల్లు చంద్ర శేఖర్ ,మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్ , ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సంగ రమేష్ ,పలు గ్రామాల సర్పంచ్లు గొల్లపల్లి మల్లేశం , బాలసాని శారద మల్లేశం, కోడిపల్లి కొమురమ్మ శ్రీనివాస్, పడిదం లావణ్య మొగిలి, బెద్దల ప్రవీణ్ ,కొంగల జగదీశ్వర్ రెడ్డి , దర్శనాల నరేష్ , సింగిరెడ్డి లింగారెడ్డి , పలు గ్రామశాఖ అధ్యక్షులు, యువ నాయకులు, పాల్గొన్నారుఖ



## జగిత్యాల లోకమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

జగిత్యాల పట్టణంలోని 50వ వార్డులో గల శ్రీ లోకమాత ఆలయాన్ని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలో పాల్గొన్నారు.అడువాల జ్యోతి లక్ష్మణ్ అమ్మవారిని దర్శించుకుని జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.

ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ, శ్రీ లోకమాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, జగిత్యాల పట్టణం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించే కుంకుమ పూజలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు.

అనంతరం ఆలయ నిర్వాహకులు, భక్తులతో అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆత్మీయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మూలస్తాం లావణ్య మహేష్, మాజీ కౌన్సిలర్ మూలస్తాం లలిత, మాజీ కౌన్సిలర్ మూలస్తాం రాజేందర్, చారి మరియు ఆలయ నిర్వాహకులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ దశమ కర్మ, సంవత్సరీక కార్యక్రమాల్లో పాల్గొన్న జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్







త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్ తల్లి లక్ష్మీ దశమ కర్మ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై, లక్ష్మీదేవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అలాగె జగిత్యాల గార్డెన్‌లో జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చక్రధర్, డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ అమరేశ్వర్, డాక్టర్ శ్వేత గారి తల్లి మీనాక్షమ్మ దశమ కర్మ కార్యక్రమానికి అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరయ్యారు. మీనాక్షమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అలాగే జగిత్యాల పట్టణానికి చెందిన గోవిందపల్లె సునీల్ రావు గారి తల్లి సంవత్సరీక కార్యక్రమంలో కూడా అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, తల్లిదండ్రులను కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, వారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ కుటుంబ సభ్యులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమాల్లో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకలపై పోలీసుల కీలక సూచనలు



త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

నిబంధనలు వెల్లడించిన పేట అర్బన్ సీఐ పి. రమేష్

చిలకలూరిపేట పట్టణంలో రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పట్టణ ప్రజలకు, వినాయక మండపాల నిర్వాహకులకు అర్బన్ సీఐ పి. రమేష్ పలు కీలక సూచనలు జారీ చేశారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరుతూ మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, పాటించవలసిన నిబంధనలను ఆయన వివరంగా వెల్లడించారు.

ఐదుగురితో కమిటీ ఏర్పాటు తప్పనిసరి – పూర్తి బాధ్యత వారిదే

వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే వారు తప్పనిసరిగా కనీసం ఐదుగురు సభ్యులతో కూడిన ఒక కమిటీగా ఏర్పడాలి. విగ్రహాన్ని 3, 5, 7 లేదా 9 రోజులు.. ఎన్ని రోజులు ఉంచినా ఆ కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాలి. మండపాల ఏర్పాటుకు, విగ్రహాల ప్రతిష్ఠణకు స్థానిక పోలీసుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం చట్టపరంగా తప్పనిసరి అని సీఐ స్పష్టం చేశారు.

విద్యుత్ భద్రత మరియు అగ్నిమాపక నివారణ చర్యలు?మండపాల్లో విద్యుత్ అలంకరణల విషయంలో నిర్వాహకులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి. అనధికారికంగా విద్యుత్ లైన్లను నేరుగా కనెక్ట్ చేయడం, దొడ్డిదారులు తొక్కడం వంటివి చేయకూడదు. విద్యుత్ షాక్‌లు లేదా ఇతర షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ఎలాంటి అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా తగిన అగ్నిమాపక నివారణ చర్యలు పాటించాలని ఆయన గట్టిగా సూచించారు.

రాత్రి సమయాల్లో తప్పనిసరి కాపలా – శబ్ద యంత్రాలకు (డీజేలకు) పూర్తిగా అనుమతి లేదు

మండపాల వద్ద రాత్రి సమయాల్లో నిర్వాహకులలో ఎవరో ఒకరు విధిగా కాపలా ఉండాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా నిమజ్జన ఊరేగింపుల్లో ఎలాంటి శబ్ద యంత్రాలకు (డీజే సౌండ్ సిస్టమ్స్‌కు) ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ పి. రమేష్ స్పష్టం చేశారు. పట్టణ ప్రజలందరూ, యువజన సంఘాల ప్రతినిధులు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందించి వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇవాళ, రేపు సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు

త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

తేదీ: సెప్టెంబర్ 10, 2026ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నేడు మరియు రేపు ఏపీ సచివాలయంలో ఎనిమిదవ కలెక్టర్ల సదస్సు జరగనుంది. రెండు రోజులపాటు జరిగే ఈ అత్యంత కీలకమైన సమావేశంలో జిల్లా ఆర్థిక వృద్ధి, స్వర్ణాంధ్ర విజన్, సంక్షేమం, మానవాభివృద్ధి, సాంకేతికత, మరియు ప్రభుత్వ పథకాల అమలు సహా పంతొమ్మిది కీలక అంశాలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించనున్నారు.

?ఈ సదస్సులో పెట్టుబడులు, శాంతిభద్రతలు, మరియు ప్రజా సేవల అమలు తీరుపై క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను జిల్లా కలెక్టర్ల నుండి ఆయన ప్రత్యక్షంగా తెలుసుకోనున్నారు. ప్రభుత్వ పాలనను మరింత




పారదర్శకంగా మరియు ప్రజలకు చేరువ చేసే దిశగా అధికారులకు తగు దిశానిర్దేశం చేయనున్నారు.

## అప్రకటిత కరెంటు కోతలను నిరసిస్తూ రైతులు, యువత పెద్ద ఎత్తున ఆందోళన రాయికల్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించి -జగిత్యాల నిర్మల్ ప్రధాన రహదారిపై రాయికల్లో రైతుల రాస్తారోకో

త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలో గత కొద్ది రోజులుగా కొనసాగుతున్న అప్రకటిత కరెంటు కోతలను నిరసిస్తూ స్థానిక రైతులు, యువత పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగం, రాయికల్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట బైఠాయించి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.ప్రధానాంశాలు పార్టీలకతీతంగా ఏకమైన రైతులు రాజకీయాలకు, పార్టీ జెండాలకు అతీతంగా మండలంలోని వివిధ గ్రామాల రైతులు, యువకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆందోళనలో పాల్గొన్నారు.పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన విద్యుత్ కోతల వల్ల మోటర్లు నడవక పొలాలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడాల్సి వస్తోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధికారుల సానుకూల హామీ:** రైతుల సమస్యలపై స్థానిక విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు.



సమస్య తీవ్రతను జిల్లా స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా సమగ్ర నివేదిక పంపుతామని లిఖితపూర్వకంగా/మౌఖికంగా హామీ ఇచ్చారు.

**ఆందోళన విరమణ:** అధికారుల హామీతో రైతులు తమ ఆందోళనను తాత్కాలికంగా విరమించారు. సమస్య త్వరగా పరిష్కారం కాకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పట్టణ కోఆర్డినేటర్ తురగా శ్రీధర్ రెడ్డి, గోపి రాజిరెడ్డి, గడ్డం గంగారెడ్డి,బత్తిని భూమయ్య, కోయ్యేడి మహిపాల్ రెడ్డి,భూష గంగ మల్లయ్య, నాగిరెడ్డి





తిరుపతి, అనుమల్ల సత్యనారాయణ, కుమ్మరిపల్లి మాజీ సర్పంచ్ ఉడత నందయ్య, కుమ్మరిపల్లి సర్పంచ్ గుమ్మడిసంతోష్ లు తదితరులు పాల్గొన్నారు

## హామీలు అమలు చేయలేక ప్రశ్నించే గొంతులను అరెస్టు చేస్తున్న 420 హామీలతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా?అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం జగిత్యాల లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది పాదం తిరుపతి**

త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి ,బిఆర్ఎస్వి జిల్లా నాయకులు నేరెళ్ల మహేష్ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జి వెంకటేష్ బిఆఆర్ఏస్ నాయకులు చెవుల రవీందర్లను జగిత్యాల పట్టణ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాంప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును పోలీసు చర్యలతో అణచివేయడం సరికాదు

**హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనుఅమలు చేయాలని ప్రజలు, విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. హామీల అమలుపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం. ప్రశ్నించే వారిని



అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం

**విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి,కళాశాలలఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.

**అరెస్టులతో ఉద్యమాలను అడ్డుకోలేరు**

ముందస్తు అరెస్టులు, పోలీసు నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలను అడ్డుకోవచ్చని ప్రభుత్వం భావించడం పొరపాటు.ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజా సమస్యలపై



మా పోరాటం కొనసాగుతుంది.

**అక్రమ అరెస్టులకు భయపడేది లేదు**

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం మా ప్రజాస్వామ్య హక్కు. అక్రమ అరెస్టులు చేసి భయపెట్టాలని చూస్తే మరింత బలంగా ప్రజల తరఫున ప్రశ్నిస్తాం. ప్రభుత్వం వెంటనే అక్రమ అరెస్టుల విధానాన్ని విడనాడి, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని పాదం తిరుపతి డిమాండ్ చేశారు

## పశువులను పూజించడం ఆనవాయితీ ...నేడు పోలాల అమావాస్య!!

త్రినేత్ న్యూస్, సెప్టెంబర్ 10:

ప్రతియేటా శ్రావణమాసంలో వచ్చే అమావాస్యను హైందవ సంస్కృతి సాంప్రదాయాల లో పోలాల అమావాస్య గా భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారని, జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ అన్నారు. రైతులకు తోడునీడగా నిలిచిన పశువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటుకోవడం భారతీయ సంప్రదాయాల్లో ఒక విశిష్టమైన ఆచారమని అలాంటి గొప్ప భావనను ప్రతిబింబించే పర్వదినమే పోలాల అమావాస్య అని ఈ సందర్భంగా పశువులను పూజించడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆనవాయితీ అని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు. వ్యవసాయాధారిత మన సమాజంలో ఆవులు, ఎద్దులు, బర్రెలు, దున్నలు వంటి పశువులు రైతులకు ఎంతో తోడ్పాటునందించేవి. పొలం దున్నడం మొదలు అనేక వ్యవసాయ పనుల్లో అవి రైతుకు అపారమైన సహాయం చేసేవి.

వర్షాకాలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగి, నాట్లు పూర్తయి శ్రావణ బహుళ అమావాస్య సమయానికి పొలాలన్నీ పచ్చని పచ్చదనంతో కళకళలాడుతుంటాయి. పశువులకు కూడా కొంత విశ్రాంతి లభించేది. తమ శ్రమతో రైతుకు, వ్యవసాయానికి మేలు చేసిన పశువుల పట్ల కృతజ్ఞతగా రైతులు వాటిని నీటితో శుభ్రంగా కడిగి, కొమ్ములకు రంగులు వేసి, అలంకరించి, ప్రేమతో పూజించడం సంప్రదాయంగా మారింది. ఈ ఆచారంలో మనిషి--పశువు మధ్య ఉన్న అనుబంధం, రైతు హృదయంలోని కృతజ్ఞతాభావం ప్రతిఫలిస్తాయి.

పోలాల అమావాస్యను ముఖ్యంగా సంతానం కలిగిన మహిళలు తమ పిల్లల ఆయురారోగ్యాలు, క్షేమం కోసం భక్తిశ్రద్ధలతో ఆచరిస్తారు. సంతాన సౌభాగ్యం, పిల్లల శ్రేయస్సు కోసం ఈ వ్రతాన్ని నిర్వహించడం అనేక ప్రాంతాల్లో సంప్రదాయంగా కొనసాగుతోంది.

పోలాల అమావాస్య వ్రతకథ

పురాణ గాథల ప్రకారం పూర్వం ఒక గ్రామంలో బ్రాహ్మణ దంపతులు నివసించేవారు. వారికి ఏడుగురు కుమారులు. యుక్తవయస్సు వచ్చిన తర్వాత ఆ ఏడుగురికీ వివాహాలు జరిపించారు. కాలక్రమంలో వారికి సంతానం కూడా కలిగింది. ఏడుగురు కుమారులు అదే గ్రామంలో వేర్వేరుగా కాపురాలు ఏర్పాటు చేసుకున్నారు.

తమ పిల్లలు క్షేమంగా, సుఖసంతోషాలతో ఉండాలంటే శ్రావణమాసంలో వచ్చే అమావాస్య రోజున పోలాంబ అమ్మవారిని పూజిస్తూ వ్రతం ఆచరించాలని పెద్దలు చెప్పడంతో, ఆ



కుటుంబంలోని వారందరూ శ్రావణమాసం కోసం ఎదురుచూసేవారు.

శ్రావణమాసం రాగానే ఆ మాసంలో వచ్చే ముఖ్యమైన పూజలు, వ్రతాలన్నింటినీ భక్తితో ఆచరించారు. చివరిగా వచ్చే పోలాల అమావాస్య వ్రతాన్ని కూడా ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. అయితే, ఆ వ్రతం రోజున ఉదయాన్నే చివరి కుమారుడి కుమారుడు మరణించడంతో కుటుంబమంతా విషాదంలో మునిగిపోయింది. దీంతో ఆ ఏడాది వ్రతాన్ని ఆచరించలేకపోయారు.

మరుసటి సంవత్సరం మళ్లీ వ్రతం చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ విధివశాత్తు ఆ ఏడాది కూడా చివరి కుమారుడి మరో బిడ్డ మరణించడంతో వ్రతం చేయడం సాధ్యపడలేదు. ఇలా ప్రతి ఏడాది వ్రతానికి ఏర్పాట్లు చేసుకోవడం, అనుకోని విషాదం సంభవించడం, వ్రతం వాయిదా పడటం వరుసగా ఏడేళ్లపాటు కొనసాగింది.

దీంతో మిగిలిన ఆరుగురు కోడళ్లు, "ఏడో కోడలి కారణంగానే మనం వ్రతం చేయలేకపోతున్నాం" అంటూ ఆమెను నిందించేవారు. ఈ మాటలతో ఏడో కోడలు తీవ్రంగా మనస్తాపానికి గురయ్యేది.

ఎనిమిదో సంవత్సరం కూడా పోలాల అమావాస్య వ్రతానికి ఏర్పాట్లు చేశారు. అయితే ఆ రోజూ ఏడో కోడలి బిడ్డ మరణించాడు. ఈ విషయం బయటకు తెలిస్తే మళ్లీ తననే నిందిస్తారనే ఆవేదనతో, తన దుఃఖాన్ని మనసులోనే దాచుకుని ఆమె మిగిలిన వారితో కలిసి వ్రతంలో పాల్గొంది. అందరూ భక్తిశ్రద్ధలతో పూజ చేస్తుంటే, ఆమె మాత్రం తన గుండెలోని బాధను దిగమింగుకుంటూ యాంత్రికంగా వ్రతాన్ని పూర్తి చేసింది.

రాత్రి బాగా చీకటి పడింది. గ్రామంలోని వారందరూ నిద్రలోకి జారుకున్న తర్వాత, ఆమె తన బిడ్డను తీసుకుని గ్రామ పొలిమేరలో కొలువై ఉన్న పోలేరమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అమ్మవారి సన్నిధిలో తన బిడ్డను ఉంచి, దుఃఖంతో కన్నీరు మున్నీరుగా విలపించింది.

అప్పటికే గ్రామ సంచారం ముగించుకుని అక్కడకు చేరుకున్న గ్రామదేవత పోలేరమ్మ, ఆమెను చూసి ఎందుకు ఏడుస్తున్నావని ప్రశ్నించింది. ఏడో కోడలు గత ఎనిమిదేళ్లుగా తన జీవితంలో జరిగిన



సంఘటనలను, తనపై పడిన నిందలను, తన హృదయంలో పేరుకుపోయిన బాధను అమ్మవారికి వివరించింది.

ఆమె భక్తికి, ఆవేదనకు కరుణించిన పోలేరమ్మ ఆమెకు అక్షతలు ఇచ్చి, గతంలో మరణించిన తన పిల్లల వద్ద ఆ అక్షతలను చల్లి, వారిని పేరుపేరునా పిలవమని చెప్పిందని కథనం. ఆమె అమ్మవారి ఆదేశం మేరకు భక్తితో ఆచరించగా, తన పిల్లలందరూ తిరిగి లభించారని లోకోక్తి చెబుతోంది. ఆనందంతో ఆమె పిల్లలందరినీ వెంటబెట్టుకుని అమ్మవారి సన్నిధికి చేరి కృతజ్ఞతలు తెలిపి, ఆశీస్సులు పొంది ఇంటికి చేరుకుంది. మరుసటి రోజు జరిగిన విషయాన్ని గ్రామస్థులకు వివరించింది. అందరూ ఆనందించారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది పోలాల అమావాస్య వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించడం ప్రారంభమైందని ప్రజల విశ్వాసం.

పూజా విధానం

పోలాల అమావాస్య రోజున కంద మొక్కను పూజా గదిలో ఉంచి, దానికి తొమ్మిది పసుపు కొమ్ములు కట్టడం సంప్రదాయంగా వస్తోంది. ముందుగా విఘ్నేశ్వరుడిని ఆరాధించి, అనంతరం కంద మొక్కలో మంగళగౌరీ దేవిని లేదా సంతానలక్ష్మీ దేవిని ఆహ్వానించి షోడశోపచార పద్ధతిలో పూజ నిర్వహిస్తారు.

ఐదు రకాల పిండి వంటకాలను నైవేద్యంగా సమర్పించడం ఆచారంగా ఉంది. పూజ అనంతరం పోలాల అమావాస్య వ్రతకథను భక్తిశ్రద్ధలతో వింటారు. అనంతరం తమ శక్తి మేరకు ముత్తైదువులకు భోజనం, తాంబూలాలు అందజేస్తారు.

పోలాల అమావాస్య కేవలం ఒక వ్రతం లేదా పూజా కార్యక్రమం మాత్రమే కాదు. మన జీవితానికి తోడ్పడే ప్రతి జీవి పట్ల కృతజ్ఞత చూపాలనే గొప్ప సందేశాన్ని అందించే పర్వదినం. ప్రకృతితో మానవుడికి ఉన్న విడదీయరాని సంబంధాన్ని ఈ పండుగ గుర్తుచేస్తుంది.

. కృతజ్ఞత, కరుణ, భక్తి అనే మూడు విలువలను ఒకే వేదికపై నిలబెట్టే అపూర్వమైన పండుగే పోలాల అమావాస్య అని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు

## రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో కాళోజీ నారాయణ రావు గారి జయంతి, తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో కాళోజీ నారాయణ రావు గారి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.విద్యార్థినీవిద్యార్థులందరికీ పాఠశాల ఆ మహనీయుని గొప్పతనాన్ని చాలా చక్కగా వివరించి చెప్పారు.

పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు మనం తెలంగాణ జాతి గర్వించదగ్గమహాకవి,ప్రజా వాణి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు గారి జయంతిని జరుపుకుంటున్నాము. ఈ రోజును తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా "తెలంగాణ భాషా దినోత్సవం"గా ప్రకటించుకోవడం మన అందరికీ ఎంతో గర్వకారణం. కాళోజీ కేవలం



పుస్తకాలకే పరిమితం కాలేదు. ప్రజల కష్టాలను, కన్నీళ్లను తన కవితల్లో ప్రతిబింబించారు. "అన్యాయాన్ని ఎదిరించాలి, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి" అని తన రచనల ద్వారా చాటిచెప్పారు. నిజాం నిరంకుశ పాలనను, అరాచకాలను తన కలంతో గట్టిగా ఎదిరించిన నిర్భయ యోధుడు ఆయన. "నా గొడవ" పేరుతో ఆయన రాసిన కవిత్వం ప్రతి ఒక్కరిలోనూ చైతన్యాన్ని నింపింది. ప్రజల భాషలోనే సాహిత్యం ఉండాలని నమ్మిన గొప్ప వ్యక్తి కాళోజీ. మన తెలంగాణ యాసలోని పదునును, సౌందర్యాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు.ఆయన ఆశయాలను స్మరిస్తూ, సమాజంలో మంచిని కోరుకుంటూ, మన మాతృభాషను గౌరవిద్దాం.

ఈ గొప్ప మహనీయుని మార్గంలో నడుద్దాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులుమహేష్,రంజిత్, అఫ్సర్,రజిత, నంజన,ఇందుజ,మంజుల,స్రవంతి,కవిత ,సాయిహర్ష, దీపిక,శివాని,సౌజన్య ,కళ్యాణి, మాలతి,అహల్య,గాయత్రి,గీత రాణి, ప్రవళిక, కావ్య,ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పరిధిలో వర్షాభావం.. ఎండుతున్న పంటలు, అల్లాడుతున్న రైతన్న – గొప్పలు తప్ప ఆదుకునే నాథుడే లేడా?

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
- అంకమ్మరావుఅమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో వర్షాలు లేక పంటలు పండే పరిస్థితి లేదు. గత ఏడాది ఉన్న కొద్దిపాటి నీళ్లు ఈ ఏడాది లేవు. అయ్యిందే అయ్యిండి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది తప్ప క్షేత్ర స్థాయిలో రైతుకు ఒరిగిందేమీ లేదని రైతాంగం మండిపడుతోంది.

**నీళ్లు వదలని వైనం:**
మేము పట్టిసీమ నుంచి నీళ్లు తెచ్చాం అని, పోలవరం నుంచి తెచ్చాం అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి. కానీ ఇప్పటికి కాలువలకు ఒక్కసారి కూడా నీళ్లు వదల్లేదు. సాగునీరు సంగతి పక్కన పెడితే సాయంత్రం కాలం తాగడానికి మంచినీళ్లు కూడా వదలడం లేదు. చెరువులు, కుంటలు అడుగంటిపోయాయి. బోర్లు వేస్తే నీళ్లు పడడం లేదు.

**ఏ పంట వేయాలో తెలియని అయోమయం:**
రైతు పొగాకు వేస్తే పొగాకు వద్దంటున్నారు. ప్రత్యామ్నాయ పంటగా మిర్చి వేస్తే మిర్చికి గిట్టుబాటు ధర లేదు, మిర్చి వద్దంటున్నారు. పత్తి, మొక్కజొన్న వేసినా అదే పరిస్థితి. మరి రైతు ఏం వేసి బతకాలి? ఏం చేసి కుటుంబాన్ని పోషించాలని ప్రశ్నిస్తున్నారు

**.కరువుతో అల్లాడుతున్న రైతు, ఉపాధి లేక వలస వెళ్తున్న జనం:**







ఈసంవత్సరంతీవ్రకరువుతోరైతులుఅల్లాడిపోతున్నారు. పంటలు ఎండిపోయి పెట్టుబడి కూడా రావడం లేదు. దీంతో గ్రామాల్లో ఉపాధి లేక యువత, రైతు కూలీలు హైదరాబాద్, చెన్నై వంటి నగరాలకు వలస వెళ్తున్నారు.

**ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరలు:**
ఒకవైపు పంట చేతికి రాక, మరోవైపు నిత్యావసర ధరలు మండిపోతున్నాయి. ఉప్పు, పప్పు, నూనె, గ్యాస్, కరెంటు బిల్లు, పెట్రోల్, డీజిల్ అన్నీ రెండు, మూడు రెట్లు పెరిగాయి. ఒక ఎకరా పంట వేసుకోవాలంటే ముందే రూ. 30,000 నుంచి రూ. 40,000 వరకు పెట్టుబడి అవుతోంది. కానీ పంటకు గిట్టుబాటు ధర మాత్రం లేదు. ప్రభుత్వం ప్రకటించే మద్దతు ధర కాగితాలకే పరిమితమవుతోంది.

**ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలి:**
ఎన్నికలు వచ్చేసరికి జడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికల్లో గొప్పలు చెప్పడం కాదు, ప్రజల బాధలు అర్థం చేసుకోవాలి. రైతుల కష్టాలు, కన్నీళ్లు చూడాలి. బ్యాంకు రుణాలు మాఫీ చేయాలి, వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి, వెంటనే కాలువలకు నీళ్లు వదలాలి.వర్షాభావం లేక పంటలు లేక ప్రజలు అల్లాడిపోతుంటే మేము ఇది చేశాం, అది చేశాం అని చెప్పుకుంటూ తిరగడం కాదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అయినా, రాష్ట్ర ప్రభుత్వం అయినా కలిసి ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని ఆదుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని రైతులు హెచ్చరిస్తున్నారు.

## భైంసాలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు తెలంగాణ పోరాటంలో ఐలమ్మ పోరాటం చరిత్రలో గొప్ప అధ్యాయం – నాయకులు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా భైంసావ్యవసాయమార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ షిండే ఆనంద్ రావు పాటిల్ నాయకత్వంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సుంకేట పోషెట్టి, ఐలమ్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ మహాశెట్టివార్, లక్ష్మణ్ చంద్రే, మహాగావ్ మాజీ సర్పంచ్, మాజీ కౌన్సిలర్ పోశెట్టి.తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమెకు గౌరవ సూచకంగా రెండు నిమిషాలు





మౌనం పాటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలను స్మరించుకున్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె పోషించిన కీలక పాత్రను కొనియాడారు. నాటి కాలంలోనే చాకలి ఐలమ్మ జమీందారులు, భూస్వాములకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి తెలంగాణ పోరాట చరిత్రలో ఒక గొప్ప అధ్యాయాన్ని లిఖించారని తెలిపారు.

వెట్టిచాకిరి నిర్మూలన కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ఎంతో గొప్పదని, అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన

## మట్టి గణపతులను పూజిద్దాం..పర్యావరణాన్ని కాపాడుదాం: జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.







**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
మట్టి గణపతులు పూజించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అన్నారు.
కలెక్టరేట్ లో గురువారం అధికారులకు, సిబ్బందికి అదనపు కలెక్టర్ ఉచిత మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో మంచి మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కృత్రిమ రంగుల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని, ప్రతి ఒక్కరూ మట్టితో చేసిన విగ్రహాలనే పూజించాలని అన్నారు. పండుగలన్ని సాంప్రదాయ పద్ధతుల్లో పర్యావరణ హితంగా జరుపుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళులు



**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
బాన్సువాడ: బాన్సువాడ పట్టణంలోని తాడ్కోల్ రోడ్డులో గురువారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ శ్రీ బాజీ రెడ్డి గోవర్ధన్ గారి సూచనల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాటపటిమచిరస్మరణీయమనిఅన్నారు.భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అన్యాయాలకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం తెలంగాణ ప్రజల్లో చైతన్యాన్ని రగిలించిందని పేర్కొన్నారు.
తనకు జరిగిన అన్యాయాన్ని ఎదిరిస్తూ, పేదలు మరియు రైతుల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారని, ఆమె చూపిన తెగువ మహిళా శక్తికి, సామాజిక న్యాయానికి ప్రతీకగా నిలిచిందన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని తెలిపారు.చాకలి ఐలమ్మ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,సమాజంలో సమానత్వం,సామాజిక న్యాయం కోసం ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి,ఏఐబిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాం చందర్, మాజీ జడ్పీటీసీ నార్ల రత్న కుమార్,మాజీ కౌన్సిలర్ బాడీ శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రమేష్ యాదవ్,మైనారిటీ నాయకుడుఇసాక్,కౌన్సిలర్లుఫెరోజ్ఖాన్,మాక్బూల్,మొగులన్న,అనిల్ కుమార్,మోచి గణేష్,శివ సూరి,మహేష్,గంగారాం,వేణు,కాసుల

## ఏపీలోని 22 జిల్లాల్లో అత్యవసర చికిత్స విభాగాలు ఏర్పాటు

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇరవై రెండు జిల్లాలలో అత్యవసర వైద్య చికిత్స విభాగాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సుమారు రెండు వందల నలభై తొమ్మిది కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో పది క్రిటికల్ కేర్ బ్లాకులు మరియు పన్నెండు ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను నిర్మిస్తున్నారు.
ఈ నేపథ్యంలో ఈ నెల పన్నెండవ తేదీన విజయవాడ పాత ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్ కేంద్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రారంభించనున్నారు. మిగిలిన ఇరవై ఒకటి జిల్లాలలో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ బ్లాక్ కేంద్రాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్‌గా ప్రారంభించనున్నారు.
ఈ అత్యవసర వైద్య సేవల విస్తరణ ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యం



త్వరితగతిన అందుబాటులోకి వస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు గోప్యంగా మరియు అత్యవసరంగా వైద్య సేవలు అందించడానికి ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయి. వైద్య మరియు ఆరోగ్య రంగంలో మౌలిక వసతుల మెరుగుదలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తద్వారా సామాన్యులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు ఉచితంగా అందుతాయని అధికారులు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రతి అభ్యర్థి పోటీ చేయాలి: విడదల రజిని

**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి విడదల రజిని కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా పోటీ చేయాలని స్పష్టం చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా రాజీపడే ప్రసక్తే లేదని, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి సహాయం కావాలన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి కావడానికి ప్రధాన కారణం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని విడదల రజిని పేర్కొన్నారు. 2019 లో నన్ను గెలిపించిన చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలనుఎప్పటికీమరచిపోలేనన్నారు. ఇకపై చిలకలూరిపేటలోనే ఉంటానని, ఇక్కడి నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నుంచి ప్రతీ స్థానంలోనూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థులు బరిలో నిలవాలని, ఎలాంటి బెదిరింపులకు, తప్పుడు కేసులకు భయపడకుండా ధైర్యంగా గట్టి పోటీ ఇవ్వాలని ఆమె కోరారు. పార్టీ శ్రేయస్సును



కాపాడుకుంటూ, రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం పీఠంపై కూర్చోబెట్టేలా ప్రజలు, శ్రేణులు ఉద్యమించాలని ఆమె ఆకాంక్షించారు.
కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై జరుగుతున్న అణచివేతను, ఒత్తిళ్లను తీవ్రంగా తిప్పికొడతామని హెచ్చరించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తానే స్వయంగా ముందుండి పోరాటం చేస్తానని ఆమె భరోసా కల్పించారు. స్థానిక ఎన్నికల్లో వైకాపా జెండా ఎగరేయడమే లక్ష్యంగా శ్రేణులంతా ఐక్యంగా పని చేయాలని కోరారు.

## రాయికల్ పట్టణ ఇందిరానగర్ రోడ్డుపై బురద నీరు పట్టించుకోని మున్సిపల్ అధికారులు మూడో వార్డ్ కౌన్సిలర్ చోహన్ శ్రీనివాస్ ఆరోపణ



**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని చౌహాన్ శ్రీనివాస్ జనసేన పార్టీ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేశాను, మా వార్డ్ సమస్యలపై మా వార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్ సమస్యలు తెలపడం జరిగింది, ఇంద్రనగర్ కాలనిలో 3వ వార్డులో ఇళ్లలోకి వెళ్ళడానికి స్కూల్ పిల్లలు నడవడానికి వీలు లేకుండా



ఉంది దారి వర్షం పడిన బురద మయం అవుతుంది డ్రైనేజి కూడా క్లీన్ లేదు మా వార్డు కౌన్సిలర్ రాకేష్ నాయక్ దృష్టికి తీసుకెళ్ళాను ఈ దారి స్కూల్ వెళ్లే దారి కూడా క్లీన్ ఉండదు మరియు డ్రైనేజీ సమస్య మా కాలనీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు వృద్ధులు నడుచుకుంటూ వెళ్లాలంటే పాములు తేలు విషపురుగులు తిరుగుతూ ఉండేవి మా యొక్క వార్డ్ కౌన్సిలర్ రాకేష్ నాయక్ తో మాట్లాడంతో వెంటనే స్పందించి త్వరగా హుటా హుటిన సమస్య పరిష్కారం చేసారు

## కలెక్టరేట్ లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం



**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
ముందుగా అదనపు కలెక్టర్, అధికారులతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఐలమ్మ పోరాటాలను గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పాత్రను వివరించారు. నాటి కాలంలోనే దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం



చేసి తెలంగాణ పోరాటాల చరిత్రలో ఒక గొప్ప అధ్యాయాన్ని లిఖించుకుందని తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలనకు పాటుపడిన గొప్ప మహిళ అని వివరించారు. చాకలి ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చాకలి ఐలమ్మ లాంటి వీర వనితల చరిత్రను నేటి తరం ప్రజలు తెలుసుకోవాలన్నారు.
ఈ వర్ధంతి కార్యక్రమంలో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ శంకర్, సిపిఓ గంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి





**త్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**
గంగారం మండలంలోని గ్రామ రైతులకు తెలియజేయునది ఏమనగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని తెలియజేస్తున్నాము ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ లేని రైతులకు ఎరువులు మరియు ఏ ఇతర స్కీములు వర్తించవని తెలియజేయడం జరుగుతుంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొరకు రైతులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు ఆధార్ కార్డు లింక్ ఉన్నటువంటి సెల్ తీసుకొని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించవలసినదిగా తెలియజేయడమైనది
వ్యవసాయ శాఖ గంగారం

## డిండి మండల కేంద్రములో ఊరకుక్కల వీరవిహారం




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

డిండి మండల కేంద్రములో స్థానికముగా ఉన్నటువంటి వ్యవసాయదారుడు భూరమోని లింగమయ్య అనే వ్యక్తి దొడ్డిలో పెంచుతున్నటువంటి మేకపిల్లల పైన కుక్కల మెరుపుదాడితో 7 మేకపిల్లలు చనిపోవడం చాలా బాధాకరం ఈ సంఘటన వలన లింగమయ్యకు 20000/- దాకా నష్టం జరిగింది దీనిపై లింగమయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది కాబట్టి దీనిపైన గ్రామ సర్పంచ్ గ్రామ పంచాయతీ అధికారులు వార్డు మెంబెర్స్ అందరు స్పందించగలరని లింగమయ్య కోరడమైనది

## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ : గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెలకపల్లి మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 41 వ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ పోరాటం తెలంగాణ నైజాశీ సంస్థానంలో భూ పోరాటాలకు ఊపు నిచ్చిందని అన్నారు. పోరాటాల విస్తృతమై అజ్ఞాతంలో ఉన్న నాయకులకు అన్నము గంపల్లో తీసుకెళ్తే పోలీసులు పట్టుకుంటారని చాకలి బట్టల మూటలో అన్నం తీసుకెళ్లి కమ్యూనిస్టు దళాలకు పెట్టిందని అన్నారు. సాహసం ధైర్యం ఆమె ఊపిరి అని ఐలమ్మ భూ వివాదంలో ఓటమి పాలైన దేశముక్ రామచంద్రారెడ్డి పాలకుర్తి పై అనేక సార్లు దాడులు జరిపించాడన్నారు. ఐలమ్మ ధైర్యంగా నిలబడి భూమి కోసం నమ్మిన ఆశయం కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో పోరాడి ఎన్ని కష్టాలు వచ్చినా చలించలేదన్నారు. ఎర్రజెండాను ఎత్తుకొని1985 సెప్టెంబర్ 10న పాలకుర్తి లోనే తన మనమరాలు ఇంట్లోనే మరణించిందన్నారు .వేడుకలను మల్లికార్జున రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దొరల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని పలువురు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షుడు బక్కయ్య అధ్యక్షుడు శ్రీను ప్రచార కార్యదర్శి పవన్‌కుమార్ లింగస్వామి సత్యనారాయణ అబ్బాస్ మెట్రో శివ నడిపయ్య మధు పసుపల విజయ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హనుమంతరావు సింగిల్ విండో వైస్ చైర్మన్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ రమేష్ ఎత్తపు రవి బొపెల్లి నిరంజన్ అనిల్‌కుమార్ వార్డ్ నెంబర్ సొంటె మల్లేష్ వార్డ్ నెంబర్ శిరీష కొమ్ము ఆనంద్ శివ తదితరు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

తెలంగాణ ప్రభుత్వం మరియు కమిషనర్ బి.సి వెల్ఫేర్ ఇచ్చిన సూచనలు మేరకు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి గురువారం జిల్లా కలెక్టర్,మహబూబాబాద్ అనుమతితో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్ వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు.

ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ లో చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, ఆమె చూపిన ధైర్య సాహసాలను మరియు స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి ఇంచార్జ్ అధికారి టి .ఏ .వి నాగలక్ష్మి వసతి గృహ సంక్షేమ అధికారులు,జిల్లా అధికారులు,ఐ డి ఓ సి కార్యాలయ సిబ్బంది,మరియు జిల్లాలోని వివిధ సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్. రవి రాథోడ్‌లి గురువారం మహబూబాబాద్ పట్టణం లోని ప్రైవేట్ స్కానింగ్ ఆసుపత్రు లను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్బంగా వైద్యాధికారి రికార్డులను,గర్భిణీ పరీక్ష స్కానింగ్ మిషన్ పరిశీలించి, గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, గర్భస్రావం నిర్వహించే ఆసుపత్రి లను తనిఖీ నిర్వహించడం జరిగింది. పీసీపీఎండట్ యాక్ట్ ప్రకారం చట్టము ఉల్లంగించి నా వారికి 3సంవత్సరాల జైలు శిక్ష మరియు 50,000జరిమానా వేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ వీరజిత,డెమో రాజ్ కుమార్, మనోహర్, అనిల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## భైంసాలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు ఆమె పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం - ప్రిన్సిపాల్ రఘునాథ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :



భైంసాలోని గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రఘునాథ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జె. ఓంప్రకాష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆమె జీవితం యువతకు ఒక గొప్ప ప్రేరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ యు. రవికుమార్, అధ్యాపకులు డాక్టర్ శంకర్, రాజు, డాక్టర్ కల్పన, సురేందర్, డాక్టర్ సంతోష్, రాజయ్య, శ్రవణ్య, ముత్యం, రామకృష్ణ, కె. దివ్య, ఉజ్మా, అర్షియా తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

## వెలిగొండ జలాలతో మార్కాపురం సస్యశ్యామలం కావాలి బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జలహారతి.. జల్ జీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు -పీవీ కృష్ణారావు-

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10





వెలిగొండ ప్రాజెక్టు ద్వారా మార్కాపురం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించాలనే ఆకాంక్షతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు పీవీ కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు మార్కాపురం జిల్లా అభివృద్ధికి ఎంతో కీలకమన్నారు. ప్రాజెక్టుపూర్తిస్థాయిలోఅందుబాటులోకి వస్తే రైతులకు సాగునీరు, ప్రజలకు సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి ప్రజలకు పూర్తి ప్రయోజనాలు అందించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలసమన్వయంతోచర్యలుకొనసాగుతున్నా యని పేర్కొన్నారు.

జల్‌జీవన్‌మిషన్‌కుకేంద్రంభారీప్రాధాన్యతప్రధానమంత్రినరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌హర్ ఘర్ జల్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందించేందుకు భారీగా నిధులు కేటాయిస్తోందని పీవీ కృష్ణారావు తెలిపారు. 2019-20 నుంచి 2023-24 వరకు ఆంధ్రప్రదేశ్‌కు జల్ జీవన్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం రూ. 14,334.69 కోట్ల నిధులు కేటాయించిందన్నారు. 2024-25లో మరో రూ. 2,520.97 కోట్ల కేంద్ర నిధుల కేటాయింపు జరిగిందని వివరించారు. ప్రస్తుతం కొనసాగుతున్న జల్ జీవన్ మిషన్ 2.0లో తాగునీటి సరఫరాతో పాటు నీటి నాణ్యత, వాటర్ స్టోరేజ్ సిస్టమ్స్, నీటి వనరుల స్థిరత్వం, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, గ్రామస్థాయి ప్రజల భాగస్వామ్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

## ఆలూరు నియోజకవర్గ గ్రామీణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు అవసరం తెర్నేకల్ వెంకప్ప.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :




ఆలూరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి బలమైన పునాది వేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ నాయకుడు తెర్నేకల్ వెంకప్ప అన్నారు.

ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 9న విజయవాడలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ని, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీరింగ్-ఇన్-చీఫ్ శ్రీమతి గాయత్రి దేవి ని కలిసి ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి, గ్రామీణ మౌలిక వసతులు, తాగునీటి సమస్యలపై వెంకప్ప చర్చించారు.

ఈ సందర్భంగా ప్రధానంగా గ్రామాల్లో అవసరమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ, గ్రావెల్ రోడ్లకు అందుబాటులో ఉన్న నిధులను గుర్తించి, అత్యవసరతను బట్టి పనులకు ప్రాధాన్యత ఇవ్వడం గురించి చర్చించారు.

అలాగే గ్రామ పంచాయతీలకు అందుతున్న నిధులు ప్రజలకు నేరుగా ఉపయోగపడే పనులకు సక్రమంగా వినియోగించేలా పర్యవేక్షణ అవసరమని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపారు. ముఖ్యంగా సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దే విధానం ఉండాలని కోరారు. తాగునీటి సమస్యపై కూడా ప్రత్యేకంగా చర్చ జరిగింది. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే గ్రామాల వారీగా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని, ఇతర ప్రాంతాల్లో మంచి ఫలితాలు ఇచ్చిన విధానాలను పరిశీలించి అవసరమైన చోట అమలు చేయాలని సూచించారు.

గ్రామ పంచాయతీలు, ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే సమస్యలను మరింత వేగంగా పరిష్కరించవచ్చని, ఇందుకోసం సమన్వయంతో కూడిన ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని వెంకప్ప పేర్కొన్నారు.

ప్రభుత్వ నిధులు ప్రజల సొమ్ము కాబట్టి వాటి వినియోగంలో పారదర్శకత, జవాబుదారీతనం తప్పనిసరిగా ఉండాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులను కూడా సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని అధికారులను కోరారు.

ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి తాను సమర్పిస్తున్న ప్రతిపాదనలు, లేఖలపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ, వాటిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తానని వెంకప్ప తెలిపారు.

రాజకీయాల కోసం కాదు ప్రజల కోసం పనిచేయాలి. ఆలూరు అభివృద్ధి కోసం అవసరమైన ప్రతి అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం వచ్చే వరకు ప్రయత్నం కొనసాగిస్తాం. అని ఆయన అన్నారు.

గ్రామాల అభివృద్ధి గురించి యువత కూడా అవగాహన పెంచుకోవాలని, తమ గ్రామానికి ఏం అవసరం, నిధులు ఎలా వినియోగించాలి, పనుల నాణ్యత ఎలా ఉండాలి అనే విషయాలపై ప్రశ్నించే బాధ్యత యువత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

కాలానికి అనుగుణంగా ఆలోచించే, ప్రజలకు అందుబాటులో ఉండే, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే కొత్త ఆలోచనతో కూడిన నాయకత్వం ఆలూరు నియోజకవర్గానికి అవసరమని వెంకప్ప పేర్కొన్నారు.

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌ను కలిసిన మొలగవల్లి టీడీపీ సీనియర్ నాయకులు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10 :

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు కటారి కొండ శ్రీనివాసులు, కురువ బెలగంటి హనుమప్ప, కురువ రామాంజనేయులు (వన్నప్ప) కటారి కొండ విశ్వతేజ వీరంతా విద్యా శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, పార్టీ కార్యక్రమాలను గ్రామస్థాయిలో మరింత విస్తృతంగా తీసుకెళ్లడంపై చర్చించినట్లు సమాచారం.

పార్టీ కోసం కురువ సంఘం నాయకులు చేస్తున్న నిస్వార్థ సేవలను, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని నారా లోకేష్ అభినందించినట్లు సమాచారం. క్రమశిక్షణతో పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే నాయకులు, కార్యకర్తలే టీడీపీకి బలమని లోకేష్ ప్రశంసించినట్లు తెలిపారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే ప్రతి నాయకుడి కృషికి గుర్తింపు ఉంటుంది అనే విధంగా కురువ సంఘం నాయకులను అభినందించడం టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపిందని పలువురు పేర్కొన్నారు. మంగళగిరిలో జరిగిన పార్టీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిందని పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు.






ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,సెప్టెంబర్,11, 2026

www.trinetnews.com

# క్రీడలతో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణకు బాట.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:

సీరోల్ మండలం ములకలపల్లివిద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సీరోల్ మండల విద్యాశాఖ అధికారి ఇస్లావత్ లచ్చిరాం నాయక్ అన్నారు. క్రీడలు విద్యార్థులలో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

ములకలపల్లి గ్రామంలో డోర్నకల్ జోన్ 70వ స్కూల్ గేమ్స్ జోనల్ స్థాయి క్రీడోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. డోర్నకల్, కురవి, సీరోల్ మండలాల విద్యాశాఖ అధికారులు ఆంగోత్ లక్ష్మ నాయక్, వాంకుడోత్ బాలాజీ నాయక్, ఇస్లావత్ లచ్చిరాం నాయక్ సంయుక్తంగా క్రీడోత్సవాలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా లచ్చిరాం నాయక్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడా మైదానం విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, జట్టుస్ఫూర్తి,నాయకత్వలక్షణాలను పెంపొందిస్తుందని తెలిపారు. స్కూల్ గేమ్స్‌లో జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు, జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన వారు రాష్ట్ర స్థాయిలో జరిగే స్కూల్ గేమ్స్‌కు ఎంపికయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగంచేసుకునితమప్రతిభనునిరూపించుకోవాలని, క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎఫ్ ఏ ఓ బానోత్ శంకర్ నాయక్, స్థానిక సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు, జోనల్ సెక్రటరీ, వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం గ్రామదేవతలకు పూజలు

**ఆరుగాలం కష్టపడి పంటలు వేసుకుంటే మొహం చాటేసిన వానలు**

**వానలు లేక ఎండుతున్న పంటలు...**





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:

గంగారం మండల కేంద్రంలో గంగారం రైతులు వానలు కురవాలని గ్రామదేవతలకు పూజలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఏలినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వేసుకున్న పంటలు ఎండిపోతున్నాయి, ఏజెన్సీ మండలమైన గంగారంలో ఈ ఏడాది మొదట్లో కొంతవరకు వర్షాలు కురవడంతో రైతులు ఆశాభావంతో పంట పైర్లు వేసుకున్నారు. అడప దడప వర్షాలకు పంటలు ఏపుగా పెరిగి రైతుల్లో ఆశలు పెరిగాయి. గత వారం రోజులుగా ఒక్క చినుకు కూడా పడకపోవడంతో ఏపుగా పెరిగిన మొక్కజొన్న, వరి, పత్తి, కంది లాంటి పంటలు ఎండిపోతున్నాయి. రైతులు ఆశలు అడియాశలవుతున్నాయి. రైతులు నమ్మిన దేవుళ్లను కొలుస్తూ పూజలు చేస్తున్నారు. గంగారం మండల కేంద్రంలో గంగారం రైతులు స్థానికంగా ఉన్న గ్రామ దేవతలైన బొడ్రాయి, ముత్యాలమ్మ, ఆంజనేయస్వామి లతోపాటు గంగమ్మ ఆలయంలో గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు.

# దళితులు నడిచిన నేలను బి.ఆర్.ఎస్ శుద్ధి చేయడం దారుణం: ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10



మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ వద్దకు దళితులు వచ్చారనే కారణంతో బీఆర్ఎస్ నాయకులు పసుపు నీళ్లు చల్లి శుద్ధి చేయడాన్ని ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ దళితులను చిన్నచూపుచూడటం, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య సమాజంలో సరికాదన్నారు. ఇలాంటి చర్యలు సామాజిక సమానత్వానికి విరుద్ధమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కేటీఆర్, హరీష్ రావు ను ఓడిస్తామని హెచ్చరించారు.

అదేవిధంగా దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని కొత్తపల్లి తిరుపతి తెలిపారు. ప్రజా ప్రతినిధుల పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. తక్షణమే బీఆర్ఎస్ నాయకులు దళిత సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రమేష్, రాజేందర్, చరణ్, స్వామి అరుణ్, ఆకాష్, కుశాల్, ఆంజనేయులు, వెంకటేష్, అఖిల్, రాజు, సాయి, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయి: జిల్లా ఎస్పీ డా. శబరీష్,

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :





గూడూరు (సెప్టెంబర్ 10)జెడ్పీహెచ్ఎస్ (బాలుర) పాఠశాలలో నిర్వహించిన 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ గూడూరు జోనల్ స్థాయి క్రీడా పోటీలు, ఎంపికల కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థి క్రీడాకారులను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడాకారులు తమకు ఇష్టమైన క్రీడలో నిరంతరం సాధన చేస్తూ, గెలుపుఓటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమిని నిరాశగా భావించకుండా ఒక సవాలుగా తీసుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని, క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి పునాదులని పేర్కొన్నారు.

విద్యార్థులు చెడు మార్గాలు, మాదకద్రవ్యాలు, ఇతర చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. వ్యసనాలు యువత భవిష్యత్తును దెబ్బతీసే ప్రమాదం ఉన్నందున, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకుని విద్య, క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో కార్యక్రమంలో సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, సందేశాలు, ఆన్‌లైన్ ఆఫర్లకు స్పందించవద్దని సూచించారు.

అలాగే "డ్రగ్స్‌కు దూరంగాఉండండి ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించుకోండి" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. క్రీడలు, విద్యలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే లక్ష్యంతో కృషి చేయాలని, తద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలతో పాటు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# వాహనం అమ్మకం చేశారా ఆర్టీఏ రికార్డుల్లో యాజమాన్య బదిలీ తప్పనిసరి!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

వాహన యజమానులు తమ వాహనాలను ఇతరులకు విక్రయించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ సూచించారు. వాహనం విక్రయించిన తర్వాత కేవలం తెల్లకాగితంపై అగ్రిమెంట్ చేసుకోవడం మాత్రమే కాకుండా, సంబంధిత ఆర్టీఏ కార్యాలయంలో యాజమాన్య బదిలీ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని తెలిపారు. ఇటీవల (గౌతమ్) పేరు మార్చాము అనే వ్యక్తి ఆటోను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసి, కొంతకాలం తర్వాత ఈఎంఐలు చెల్లించలేక మరో వ్యక్తికి విక్రయించాడు. అయితే వాహనం విక్రయించే సమయంలో కేవలం తెల్లకాగితంపై అగ్రిమెంట్ చేసుకున్నారు. వాహనం ఆర్టీఏ రికార్డుల్లో మాత్రం గౌతమ్ పేరుమీదే కొనసాగింది. తర్వాత ఆ ఆటోలో గంజాయి తరలిస్తుండగా భద్రాచలంలో పోలీసులు పట్టుకున్నారు. ఆర్టీఏ రికార్డుల ప్రకారం వాహనం యజమాని గౌతమ్ పేరుమీద ఉండటంతో ఆయన పోలీసు కేసుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. మరోవైపు వాహనం ఫైనాన్స్‌లో ఉండటంతో పెండింగ్‌లో ఉన్న ఈఎంఐలు చెల్లించాలంటూ ఫైనాన్స్ సంస్థ నుంచి కూడా ఒత్తిడి ఎదురైంది. ఈ ఘటన వాహనం విక్రయించే ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరిక వంటిదని శంకర్ నాయక్ పేర్కొన్నారు. వాహనం అమ్మిన తర్వాత కొనుగోలుదారుడి పేరుమీద యాజమాన్య బదిలీ జరిగిందా లేదా అనే విషయాన్ని విక్రయించిన వ్యక్తి స్వయంగా నిర్ధారించుకోవాలని సూచించారు. వాహనం కొనుగోలు చేసిన వ్యక్తి ప్రమాదానికి గురిచేసినా, నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగించినా లేదా ఇతర చట్టపరమైన సమస్యల్లో చిక్కుకున్నా, ఆర్టీఏ రికార్డుల్లో వాహనం పాత యజమాని పేరుమీదే ఉంటే సమస్యలు ఎదురయ్యే అవకాశంఉంటుందనితెలిపారు. **వాహన యజమానులకు**



**విజ్ఞప్తి:**వాహనాన్ని ఎవరికైనా విక్రయించినప్పుడు కేవలం అగ్రిమెంట్ చేసుకోవడం లేదా డబ్బు తీసుకోవడంతోబాధ్యత పూర్తయిందని భావించకుండా, సంబంధిత ఆర్టీఏ కార్యాలయంలో యాజమాన్య బదిలీ ప్రక్రియనుపూర్తి చేయించుకోవాలి. రికార్డుల్లో కొత్త యజమాని పేరు నమోదైనట్లు నిర్ధారించుకున్న తర్వాతే విక్రయప్రక్రియపూర్తయిందనిభావించాలని శంకర్‌నాయక్‌సూచించారు.

# గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి..

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :



కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని రజక సంఘం అధ్యక్షులు దశరథం,ఉపాధ్యక్షులు స్థాయిలు,రజకసంఘంసభ్యులుచెన్నయ్య,మహేష్,బంగారుగడ్డమహేష్,శివుడు,చెన్నయ్య,మహేష్,అజయ్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చాకలి ఐలమ్మ చిత్రపటానికి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు గ్రామ రజక సంఘం సభ్యులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్, ఉప్ప సర్పంచ్ దేరంగుల అనిత– విజయ్,వార్డు సభ్యులు రేణు రెడ్డి,శెట్టి రాజశేఖర్,ముకురాల అశోక్ గౌడ్,కొండమోని రాజశేఖర్,ఎంగి వెంకటమ్మ రాజు,గ్రామ నాయకులు మట్ట అంజయ్య,జంగయ్య,పవన్ వాల్మీకి,జగన్,నరేందర్ గౌడ్,శివ గౌడ్,దేశముని రాములు,శ్రీను,ఊరుకొండ రామచంద్రి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కును అందజేసిన : అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

లింగాల మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన మాగిని బుడ్డయ్య తీవ్రమైన గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ ఆపరేషన్ నిమిత్తం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని గ్రహించి,రూ. 4 లక్షల విలువైన ఎల్‌వోసీ చెక్కును అందజేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అంద చేశారుపేద ప్రజల ఆరోగ్య భద్రతకు, సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తూ కష్ట కాలంలో ఆపద్బాంధవుడిగా నిలిచిన మన ప్రియతమ ఎమ్మెల్యే కు అంబటిపల్లి గ్రామ ప్రజల తరపున మాగిని బుడ్డయ్య కుటుంబ సభ్యుల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్ మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ సలోని చోబ్రా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు10 :



సబ్ కలెక్టర్ సలోని చోబ్రా గారిని ఎమ్మార్పీఎస్ అచ్చంపేట మండల అధ్యక్షులు గుద్దటి ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ గారికి శాలువా కప్పి సన్మానించి, బుక్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ అచ్చంపేట మండల ఉపాధ్యక్షుడు రాజకుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అధికార ప్రతినిధి నవీన్, కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# రుద్రూర్లో ఘనంగా చాకలి ఐలమ్మ 41 వర్ధంతి గ్రామ సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 41 వర్ధంతి ని రుద్రూర్ మండల కేంద్రం రజక సంఘం లో రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూర్ సునీత చంద్ర శేఖర్ ఘనంగా నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ షేక్ నిస్సార్, వార్డ్ మెంబెర్ విమల గౌడ్, దుర్కి రవి , రజక సంఘం అధ్యక్షులు రాజు,జనగారి నర్సిములు, వీరాపురం సాయిలు, జయరాం, చాకలి నరేందర్ మహిళలు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా మండల అధ్యక్షులు సమ్మిగౌడ్.





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:

కేసముద్రం (సెప్టెంబర్ 10)మండలకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కేసముద్రం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు సమ్మిగౌడ్ నిరూపిస్తున్నారు. గురువారం కేసముద్రం మండలం కోరుకొండపల్లి గ్రామంలో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆయన స్వయంగా వెళ్లి పరామర్శించారు.

గ్రామానికి చెందిన గాదగోని కొమురయ్య కుటుంబ సభ్యులు హరీష్, విజయేందర్, రవిలతో పాటు పోలెపాక సాంబయ్య కుటుంబ సభ్యులు రేణుక, జైకుమార్, యశ్వంత్‌లను కలిసి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు భరోసాగా ఉంటామని హామీ ఇస్తూ, రెండు కుటుంబాలకు 75 కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాసాడి బాలాజీ రెడ్డి, నాయకులు సట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... కష్టాల్లో ఉన్న కార్యకర్తలను ఆదుకుంటూ సమ్మిగౌడ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమ్మిగౌడ్ మాట్లాడుతూ. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు. మీ ఆపదలో నేను అండగా ఉంటానని తెలిపారు. అన్న అంటే మీ ముందుంటా అని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మెడి ఉపేందర్ ,మాజీ సర్పంచ్ నాగెల్లి శ్రీనివాస్,సామల నరసయ్య,భీరమ్ గోపాల్ రెడ్డి,ఉప సర్పంచ్,ఆర్ఎంపీ వెంకన్న, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ జిల్లా సెక్రటరీ రాజేందర్ యాదవ్ రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10 :

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్

ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు

ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ నాయకులు ప్రీథ్వీ రాజ్ గడ్డం మహేందర్ మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ మండలానికి గర్వకారణం..
# మాదిగ బిడ్డకు ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:



నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, ఎంబిబిఎస్ సీటు సాధించిన మన బీర్కూర్ మండల మాదిగ బిడ్డ గవ్వల సతీష్ – గంగలత దంపతుల కుమార్తె ని ఈరోజు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ బీర్కూర్ మండల అధ్యక్షులు మెక్క రమేష్ మాదిగ గారు, సలహాదారులు రాంసాని బుమయ్య గారు, కోశాధికారి నాని బాబు గారు పాల్గొని విద్యార్థినిని శాలువాతో సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ గారు, బారస టౌన్ ప్రెసిడెంట్ చీదరి బాలకృష్ణ గారు, గొల్ల సాయిలు, కొర్రి కృష్ణ, బొజ్జ వీరేశం, ఖాజా ఖాన్, అక్బర్ మరియు బారస నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలి భూపోరాట వీరమాత చాకలి ఐలమ్మ 42 వర్ధంతి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:

వేల్పూర్ మండలంలోని చాకలి ఐలమ్మ 42వ వర్ధంతిని రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. వీరనారిచాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తి కోసం పేదల విముక్తి కోసం అని కమ్యూనిస్టులు చెప్పే సిద్ధాంతం ఒక కులవృత్తి చేసుకునే మహిళ ద్వారా ఉద్భవించిందంటే నమ్మగలరా స్త్రీలంటే చిన్నచూపు చూసే వారందరికీ చాకలి ఐలమ్మ పోరాటం కలిగించింది పోలీసులను దేశ్ ముక్ లను ఎదిరించి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను తన పేరును లిఖించుకున్న వీరమాత చాకలి ఐలమ్మ అని. తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని చాటిన నిప్పుకనిగా ఆమె నిలిచారని పేర్కొన్నారు. నేటి మహిళలు ఐలమ్మ స్ఫూర్తిని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రజకులు గ్రామ ప్రజలు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# వానల్ పాడ్ లో ఓటర్ల జాబితా సవరణ - SIR లో ప్రూఫ్ చూపిస్తున్న
# ఓటర్లుఓటర్లకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్, అధికారులు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:

భైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామంలో SIR (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు తమ యొక్క గుర్తింపు ప్రూఫ్ లను చూపించి తమ ఓటును నమోదు చేసుకుంటున్నారు. అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగలక్ష్మి వినోద్, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, అంగన్వాడీ టీచర్ సునీత తదితరులు పాల్గొని ఓటర్లకు సహకరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును సరిచూసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# అచ్చంపేటలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాదిగలకు అవకాశం ఇవ్వాలి:
## మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఉదయ్ మాదిగ వినతి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:



అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇవ్వాలని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి గారిని కలిసి ఉదయ్ మాదిగ వినతి పత్రం అందజేశారు.

అచ్చంపేట నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. అచ్చంపేట నియోజకవర్గంలో దాదాపు 55 వేల మంది మాదిగలు ఉన్నారని, ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఉదయ్ మాదిగ విజ్ఞప్తి చేశారు. మాదిగలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ బీఆర్ఎస్ పార్టీ తరఫున మాదిగ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలని కోరుతూ మర్రి జనార్దన్ రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మాదిగలకు ప్రాతినిధ్యం కల్పించని పక్షంలో మాదిగలంతా ఏకమై ఉద్యమానికి సిద్ధమవుతామని ఉదయ్ మాదిగ హెచ్చరించారు.

# దేవళమ్మ చెరువుకు మహర్దశ..శాశ్వత తాగునీటి పరిష్కారమే ధ్యేయం..!
## ఎమ్మెల్యే జూలకంటిఅభివృద్ధి అంటేనే కూటమి గుర్తుకు రావాలి...జూలకంటి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:



పట్టణ పరిధిలోని దేవళమ్మ చెరువుకు మహర్దశ పట్టనున్నది. దాదాపు రూ. 6 కోట్ల 60 లక్షలతో చెరువు పునరుద్దరణకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మూడు దశాబ్దాల కాలంలో కనివిని ఎరుగని రీతిలో చెరువులోని పూడికతీత పనులు, చెరువు కట్టల బలోపేతం, గ్రీనరి, వాకింగ్ ట్రాక్ వంటి పనులకు టెండర్లు దక్కించుకున్న మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ సంస్థ త్వరలో పనులు ప్రారంభించనున్నది. ఈ నేపథ్యంలో గురువారం దేవళమ్మ చెరువుకు తాగునీరు తీసుకొచ్చేందుకు అవసరమై డీపీఆర్ ను సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశించారు. లింగాపురం ప్రభుత్వ లే-అవుట్ వద్ద ఉన్న నాగార్జున సాగర్ కుడి కాలువను పరిశీలించారు. అక్కడి నుంచి గ్రావిటి ద్వారా తాగునీరును చెరువుకు మరలించేందుకు తగిన సాధ్యాసాధ్యాలను పర్యవేక్షించి, అధికారులకు తగు సూచనలు చేశారు. వివిధ శాఖల ద్వారా రావాల్సిన అనుమతులపై సమీక్షించారు. సమగ్ర తాగునీటి సరఫరాపై ప్రతిష్టాత్మక చర్యలు తీసుకుని, పనులు ప్రారంభించారని ఎమ్మెల్యే జూలకంటి ఆధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, డీఈ రాములు నాయక్, ఏఈ రాఘవ, టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, కొమెర దుర్గారావు, మందలపు రామకృష్ణ, గట్ల కోటిరెడ్డి, సుభానీ తదితరులు ఉన్నారు.

# అండర్-17 వాలీబాల్ జిల్లా స్థాయికి ఎంపికైన గ్రేస్ మిషన్ స్కూల్ విద్యార్థులు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:





క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్న మణుగూరులోని గ్రేస్ మిషన్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు అండర్-17 వాలీబాల్ పోటీల్లో సత్తా చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యంతో జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో ఈ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. చదువుతో పాటు క్రీడలకు కూడా సముచిత ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెంపొందుతుందని తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాలలో ప్రత్యేకంగా అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి పుల్లారావు, ప్రిన్సిపాల్ మల్లేశ్వర్ రావు, సెక్రటరీ శామ్యూల్, పీఈటీ వెంకటేశ్వర్లు, వార్డెన్ వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో మరింత ఉత్సాహంతో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మణుగూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన పీఈటీ, ఉపాధ్యాయులను అభినందించారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ప్రోత్సహించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పీఈటీకి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే జిల్లా స్థాయి పోటీల్లో కూడా సమష్టి కృషితో విజయం సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# దోపిడి, పీడన ఉన్నంతకాలం మార్క్సిజం ఉంటుంది.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:






గంగారం మండలం: ప్రజలపై దోపిడి పీడన ఉన్నంతకాలం మార్క్సిజం ఉంటుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. గంగారం కొత్తగూడ మండలాల ముఖ్య కార్యకర్తలకు జనరల్ బాడీ పందెం గ్రామంలో నేడు జరిగింది. ఈక బిక్షం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్రన్న మాట్లాడుతూ వెనకబడిన ఏజెన్సీ ప్రాంతాలలో ఆదివాసి, గిరిజన ఇతర పేద ప్రజలకు అండగా నిలబడి భూమిని సంపాదించి పెట్టడంలో విప్లవకారుల కృషి త్యాగం గొప్పదన్నారు. పాలకవర్గ పార్టీల గ్రామాలలో కొందరు కమ్యూనిస్టు విప్లవ పార్టీ పని అయిపోయిందనే తప్పుడు ప్రచారం తగదన్నారు. అవినీతి అక్రమాలు తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తూ మభ్యపరుస్తున్న పాలకవర్గ పార్టీల అబద్ధపు మాటలు నమ్మొద్దు అన్నారు.

ప్రజలు ఐక్యంగా త్యాగాలతో పోరాడి సాధించుకున్న హక్కులను చైతన్యవంతంగా కాపాడుకోవాలని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు పంటకు గిట్టుబాటు ధర చట్టం చేయలేదని, పెరిగిన ఎరువులు, పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను తగ్గించలేదని ఆరోపించారు. కలిసున్న ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టడంలో ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం కుట్రలు అనేకం చేస్తుందని అన్నారు. ఫాసిస్ట్ తరహా పరిపాలన సాగిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఐక్య పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి మాట్లాడుతూ 421 హామీలకు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటి అమలులో విఫలం లేదని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పరస్పర విమర్శలు దాడులతో ప్రజా సమస్యలు గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని అన్నారు. ప్రజా పోరాటాలే పాలకవర్గాలకు నిజమైన ప్రత్యామ్నాయంగా నిలవాలని పిలుపునిచ్చారు.

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి పూనెం ప్రభాకర్ మాట్లాడుతూ గంగారం కొత్తగూడ మండలాలలో ఎండుతున్న పంటలను అధికారులు వెంటనే సర్వే చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కురుసం రంగయ్య, జోగరామయ్య, పులసం నాగేశ్వరరావు, కురసం సురేష్, సిత్తారి పాపయ్య, వాసం పాపయ్య, పూనెం వసంతరావు, తాటి నరసయ్య, కురసం సురేష్, ఈసం స్వామి, తోలం రాంబాబు, పూనెం సంజీవరావు, గుంట బుచ్చిరాములు, సువర్ణపాక సమ్మయ్య, పుల్సం వీరస్వామి, బచ్చల నరేష్, జోగ సతీష్, కల్తీ ఎర్రక్క, గొంది సమ్మయ్య, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఎండిన పంటలను అధికారులు సర్వేలు చేయాలి, ప్రతి ఎకరాకు 30000 పంట నష్టపరిహారం ఇవ్వాలని, పెరిగిన ఎరువుల ధరలు తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు చేయాలని పలు సమస్యలపై జనరల్ బాడీ జనరల్ బాడీ తీర్మానాలను ఆమోదించింది.

# చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు
# ఆమె పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం ఇంచార్జి
# ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:




దేవరుప్పుల (సెప్టెంబర్ 10)మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొలెపాక భాస్కర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు.

ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆమె జీవితం యువతకు ఒక గొప్ప ప్రేరణ అని అన్నారు. కళాశాల అధ్యాపకురాలు రహీమున్నీ సా మాట్లాడుతూ విస్నూర్ రామచంద్రారెడ్డి అరాచకాలకు ఎందరో అమాయకులు బలైపోయారు. నిజాం పరిపాలనలో ఎందరో స్త్రీలు తమ కామవాంచకు బలైపోయారు. గడిలో నగ్నంగా బతుకమ్మ ఆడించిన దుర్మార్గుడు అని తన ఆవేదనను వ్యక్త పరిచారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాధికా, హరితకుమారి,, అనురాధ, రవీందర్, సాలెహా భాను, నరేష్, సైదులు,భవాని, ఉదయ్ , మహేష్ గౌడ్,శ్రీకాంత్ ,వెంకటేశ్వర్లు, యాదగిరి,రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు.

# సెప్టెంబర్ 17 ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు
# చేయాలిజిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:



సెప్టెంబర్ 17న నిర్వహించే ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు తో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించనున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వేదిక, ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణ సమయంలో అనుసరించాల్సిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి అవసరమైన తాగునీటి సౌకర్యంతోపాటు ఇతర మౌలిక వసతులను కల్పించాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవ వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో కలిసి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు మాట్లాడుతూ పోలీస్ గౌరవ వందనం, బందోబస్తు విషయంలో పటిష్ట ఏర్పాట్లు. చేయాలని పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డీఓ రమాదేవి, డిఎఫ్ఓ జోజి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
శుక్రవారం ,సెప్టెంబర్,11, 2026
www.trinetnews.com

# ఈనెల 17 న పబ్లిక్ గార్డెన్ లోలి ఘనంగా ప్రజా పాలనా దినోత్సవం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:



ఈనెల 17 వతేదీన నాంపల్లి లోని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే తెలంగాణా ప్రజా పాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం నిర్వహణా ఏర్పాట్లపై గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జయేష్ రంజన్, వికాస్ రాజ్, అహ్మద్ నదీమ్, ముఖ్య కార్యదర్శులు నవీన్ మిట్టల్, క్రిస్టినా చొంగ్తూ, శిఖా గోయల్, హైదాబాద్ సి.పీ సజ్జనార్, ఆర్టీసీ ఎండి నాగి రెడ్డి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి తదితర సీనియర్ అధికారులు హాజయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా పాలనా దినోత్సవాన్ని పబ్లిక్ గార్డెన్ లో నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 17 న ఉదయం అసెంబ్లీ ఎదురుగా గల అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పించిన అనంతరం పబ్లిక్ గార్డెన్ కు వస్తారని తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపంవద్ద, పబ్లిక్ గార్డెన్ లో సంబంధిత అధికారులు తగు ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నగరంలోని పలు ప్రధాన భవనాలకు , చారిత్రక కట్టడాలకు విద్యుత్ దీపాల అలంకరణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకుగానూ ఈనెల 15 న పూర్తి డ్రెస్ రిహార్సల్స్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రజాపాలన దినోత్సవానికి వేయి మంది స్వయం సహాయక మహిళలతో పాటు రెండు వేల మంది హాజరవుతారని పేర్కొన్నారు.

# చెరువుల అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి...
## డబ్ల్యూడీసీ--పీఎంకేఎస్‌వై పనులను పరిశీలించిన అధికారులు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

గొల్లప్రోలు మండలంలో డబ్ల్యూడీసీ--పీఎంకేఎస్‌వై 2.0 పథకం కింద చేపట్టిన చెరువుల అభివృద్ధి పనులను చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బి. గోపీచంద్, పీఏడీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. శివరామ ప్రసాద్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాకింగ్ ట్రాక్‌లు, బెంచీలు, చిల్డ్రన్ పార్కులు, ఓపెన్ జిమ్‌లు, సౌర విద్యుత్ దీపాలు తదితర పనుల పురోగతిని పరిశీలించి, పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వన్నెపూడి, దుర్గాడ, ఏపీ మల్లవరం, ఏకే మల్లవరం, చేబ్రోలు,కోటలంకప్రాంతాల్లోనిచెరువులను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా సంస్కృత లెక్చరర్ బాలకృష్ణ జన్మదిన వేడుకలు
## స్నేహితుల మధ్య ఆనందోత్సాహంగా వేడుక



హైదారాబాద్,ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:



సంస్కృత లెక్చరర్ బాలకృష్ణ జన్మదిన వేడుకలు శ్రీనన్న నివాసంలో స్నేహితుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలకృష్ణ కేక్ కట్ చేయగా, స్నేహితులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ వేడుకలో సాయి పోలీస్, రాజా, ప్రేమ్, షాయ్ కిరణ్ తదితర స్నేహితులు పాల్గొని బాలకృష్ణకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.బాలకృష్ణ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ వృత్తి జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.స్నేహితుల సందడి, ఆత్మీయ శుభాకాంక్షల మధ్య జన్మదిన వేడుక ఆనందోత్సాహంగా సాగింది.

# ప్రజలకు ఇబ్బందులు కలగకుండా టైగర్ జోన్ ఆంక్షలను సడలించాలి: -పులిశెట్టి శ్రీనివాస్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:



జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్యం, ఎకో సెన్సిటివ్ జోన్ ఆంక్షల కారణంగా స్థానిక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీనియర్ నాయకులు, పార్లమెంటేరియన్ అడాక్ కమిటీ సభ్యులు పులిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

ప్రజల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా టైగర్ జోన్‌ను మధ్యస్థ అడవి ప్రాంతంలో ఏర్పాటు చేసి, స్థానిక ప్రజలపై ఆంక్షలను తగ్గించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా జన్నారం మండల రెవెన్యూ పరిధిలోని గోదావరి నది ఇసుకను స్థానిక ప్రజలకు, ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు, ఇతర నిర్మాణ పనులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

ఇసుక కొరత కారణంగా నిర్మాణ రంగంపై ఆధారపడిన కూలీలు, శ్రామికులు, కర్షక కుటుంబాలు ఉపాధి కోల్పోతున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. స్థానికంగా లభించే గోదావరి ఇసుకను ప్రభుత్వ పర్యవేక్షణలో టెండర్ ప్రక్రియ ద్వారా నిర్వహించి, చలాన్/రిచ్ పద్ధతిలో పారదర్శకంగా ప్రజలకు అందించే విధానం అమలు చేయాలని సూచించారు.

మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఈ అంశంపై తక్షణమే స్పందించి, జన్నారం తహసీల్దార్‌కు తగిన ఆదేశాలు జారీ చేసి స్థానిక ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని పులిశెట్టి శ్రీనివాస్ కోరారు.టైగర్ జోన్ పరిరక్షణతో పాటు స్థానిక ప్రజల జీవనోపాధి, అభివృద్ధి కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# అక్రమంగా తరలిస్తున్న 12 ఎద్దులు స్వాధీనం
## నలుగురు వ్యక్తుల అరెస్ట్.. నాలుగు బొలేరో వాహనాలు సీజ్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:



అక్రమంగా పశువులను తరలిస్తున్న నాలుగు బొలేరో వాహనాలను గొల్లప్రోలు పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఉదయం ఎన్ హెచ్ -16పై వజ్రకుటం జంక్షన్ సమీపంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కత్తిపూడి వైపు నుంచి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న నాలుగు బొలేరో వాహనాలను ఆపి తనిఖీ చేశారు. ఒక్కో వాహనంలో మూడు చొప్పున మొత్తం 12 ఎద్దులను అసౌకర్యంగా, బాధ కలిగించే విధంగా తరలిస్తున్నట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి విజయనగరం జిల్లా అలమండకు చెందిన ఇప్పిలి సురేష్, పైలా వాసు, గవర ప్రసాద్, శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఉన్నకుల శ్రీనులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఎద్దులను అలమండ నుంచి కృష్ణా జిల్లా కోసూరు గ్రామానికి తరలిస్తున్నట్లు వెల్లడించారు. 12 ఎద్దులతో పాటు నాలుగు బొలేరో వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశువులను సంరక్షణ నిమిత్తం గోశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఓయూలో ఐయూఈసీ 15వ జాతీయ సదస్సు ప్రారంభం..
## ఉన్నత విద్య-ప్రస్తుత స్థితిగతులు'పై మూడు రోజుల పాటు చర్చలు..

ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ :







అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య (ఏఐయూఈసీ) ఆధ్వర్యంలో 'ఉన్నత విద్య-ప్రస్తుత స్థితిగతులు' అనే అంశంపై 15వ జాతీయ మూడు రోజుల సదస్సు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. ఓయూ ఎన్జీవోల సంఘం, ఓయూ స్టాఫ్ అసోసియేషన్, ఓయూ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 400 మంది ప్రతినిధులు, 1,000 మందికి పైగా భాగస్వాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల ఆధునీకరణ, విద్యా ప్రమాణాల పెంపు, ఉన్నత విద్యా సంస్కరణల సమర్థవంతమైన అమలుపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఓయూ ఉపకులపతి ఆచార్య కుమార్ మొలుగరం మాట్లాడుతూ దేశ నిర్మాణంలో విశ్వవిద్యాలయాల పాత్ర కీలకమని, వర్సిటీ పాలన, అభివృద్ధిలో బోధనేతర సిబ్బంది, సేవా సంఘాలు అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. టీజీసిహెచ్ఈ కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ మారుతున్న పాలనా, విద్యా విధానాలకు అనుగుణంగా సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆర్ట్స్ అండ్ సామాజిక శాస్త్రాల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కాశీం విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు గణనీయంగా పెంచాలని కోరారు. అకాడమిక్ ఆడిట్ డైరెక్టర్ ఆచార్య ఎన్. కిషన్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు, సేవా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. సెప్టెంబర్ 12 వరకు జరిగే సదస్సులో విద్యా విధానాలు, పాలనా సంస్కరణలు, పరిశోధన, సిబ్బంది సంక్షేమంపై పలు సాంకేతిక సదస్సులు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఏఐయూఈసీ ప్రెసిడెంట్ బి.ఎస్. హోట, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బి సజ్జన్, సెక్రెటరీ అంజన్ గోష్, మారం జగదీశ్వర్, ఏలూరు శ్రీనివాసరావు, కంతం ప్రేమ్ కుమార్, ప్రోగ్రాం కన్వీనర్ అబ్దుల్ ఖాదీర్ ఖాన్, కన్వీనర్ కె.ఎస్ నాగరాజ రావు, జనరల్ సెక్రెటరీ అక్బర్ బేగ్, జాయింట్ సెక్రెటరీ పి. పవన్ కుమార్, ట్రెజరర్ బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీల రక్షణలో ప్రభుత్వాలు విఫలం
## ఢిల్లీలో కదిలే బస్సులో విద్యార్థినిపై అత్యాచార ఘటన దీనికి నిదర్శనం

**-జెన్-జీ ఉద్యమంలో విద్యార్థినులు, యువత కీలక పాత్ర**
**-మహిళా విద్యకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి: ఎస్ఎఫ్ఐ**





ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు10:

విద్యార్థినీలకు రక్షణ కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షురాలు శిల్ప, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు విమర్శించారు. దేశ రాజధాని ఢిల్లీలో కదులుతున్న బస్సులో విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని వారు అన్నారు.

భువనగిరి వెన్నెల కళాశాలలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ స్టూడెంట్స్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతుల్లో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి ప్రారంభ సూచికగా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను ప్రతిబింబించే ఎస్ఎఫ్ఐ జెండాను రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.మమత ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షురాలు శిల్ప, రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేష్, ఐద్వా జిల్లా కార్యదర్శి బి.అనురాధ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.కిరణ్, రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్లు కృపాజార్జ్, దీపిక, జ్ఞాప్తిక, డి.సుమ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శిల్ప మాట్లాడుతూ దేశంలో మహిళలు, విద్యార్థినులపై హింస, వేధింపులు, వివక్ష కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వాలు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు విద్యా సంస్థల్లో సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.జెన్-జీ విద్యార్థి ఉద్యమాల్లో విద్యార్థినులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పోరాట స్ఫూర్తిని చాటారని ఆమె అన్నారు. తమ విద్యా హక్కులు, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం కోసం యువత ముందుకు వస్తున్న తరుణంలో వారి స్వరాన్ని అణిచివేయకుండా ప్రభుత్వాలు సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ విద్యా విధానం--2020 వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా విద్యార్థినులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆమె విమర్శించారు. విద్యను ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ వైపు నడిపించడం వల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగి గర్ల్స్ డ్రాప్‌అవుట్స్ మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు.టి.నాగరాజు మాట్లాడుతూ మహిళలకు సమాన విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినుల విద్యకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లను బలోపేతం చేయాలని, భద్రతా చర్యలు పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు.మహిళలను సమాన హక్కులు కలిగిన పౌరులుగా చూడకుండా వివక్షను కొనసాగిస్తూ వారిని ఇంటికే, వంటగదికే పరిమితం చేయాలనే ఆలోచనలను ప్రోత్సహించే శక్తుల పట్ల విద్యార్థి లోకం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మహిళా విద్య, ఉపాధి, స్వేచ్ఛ, సమానత్వం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.మమత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. విద్యార్థినులపై వేధింపులు, భద్రతా సమస్యలు, హాస్టళ్ల సమస్యలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజులు, విద్యా సౌకర్యాల కొరత వంటి సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ విద్యార్థినులు తమ సమస్యలను వ్యక్తిగత సమస్యలుగా కాకుండా సామాజిక సమస్యలుగా భావించి సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. విద్యార్థినుల హక్కుల కోసం ఎస్ఎఫ్ఐ ను మరింత బలోపేతం చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దీపిక,సుమ, కృప జార్జ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, లావుడియ రాజు, జిల్లా గర్ల్స్ కన్వీనర్ ఇందు రాణి, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్, పట్టల ఉదయ్ , ధరావత్ జగన్, జిల్లా కమిటీ సభ్యులు నాయకులు కార్తీక్,ప్రసన్న,నరేందర్, నేహాల్ ,గర్ల్స్ కో-కన్వీనర్లు,, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం పోయినా అహంకారం వీడలేదు

**నియోజకవర్గానికిసంబంధించిన సమస్యలు ప్రస్తావించాలి**
**సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:

ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ ఫామ్ హౌస్ లో కేసీఆర్ అధ్యక్షతన సభను సజావుగా జరగకుండా కుట్ర చేశారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అధికారం పోయినా అహంకారం వీడకుండా పోలీసు అధికారులను, ప్రజా ప్రతినిధులను దూషించి మూడు రోజులు సభను సజావుగా జరగకుండా చేశారని

సీఎల్పీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. అధికారులపై అనుచితంగా వ్యవహరించడం, మహిళా అధికారుల ముందు టీషర్టులు విప్పి ఇబ్బంది కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసన సభాపతిని అత్యంత అభ్యంతరకరంగా దూషించారన్నారు. నిరసన తెలిపేందుకు ఎస్సీ సెల్ కార్యక్రమం చేపడితే దళితులునడిచిననేలను శుద్ధి చేసి అవమానించారు. ప్రతిపక్ష కుట్రను బలంగా తిప్పి కొట్టి, ప్రభుత్వంపై జరిగిన కుట్రను ప్రజలకు తెలియజేసినందుకు సభ్యుల్ని సీఎం అభినందించారు. జరిగిన సంఘటనలపై విచారణ చేపట్టడం జరిగిందని, సభ్యులు తప్పనిసరిగా సభలో చర్చల్లో పాల్గొనాలని సీఎం సూచించారు.

సభలో హాజరు శాతం తగ్గకుండా చూసుకోవాలని, ప్రజలు ఇచ్చిన హోదాను సరైన విధంగా ఉపయోగించుకోకపోతే భవిష్యత్ లో రాజకీయంగా రాణించలేరన్నారు. అసెంబ్లీలో సెంట్రల్ హాల్ ను ప్రారంభించుకుని దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టుకున్నామని వివరించారు. సభలో నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలు ప్రస్తావించాలని, అసెంబ్లీ జరిగినన్ని రోజులు సభ్యుల హాజరు సంపూర్ణంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదిగి కాంగ్రెస్కు నష్టం చేకూర్చాలని చూస్తున్నారని.. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోతే సునీత లక్ష్మా రెడ్డి, సబితా ఇంద్రా రెడ్డి రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని సీఎం అన్నారు. పోలీస్ సిబ్బందిలో కేటీఆర్ కు రేవంత్ రెడ్డి కనిపించినట్టున్నారని.. అంత ఆక్రోశంతో అధికారులపై దాడులు చేశారని మండిపడ్డారు. దేశానికి మనం చేసిన జనగణన రోల్ మోడల్ అని, ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనత సీఎం అన్నారు. తెలంగాణ నమూనాను జనగణనలో కులగణన చేపట్టాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. సర్ పేరుతో ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని, ఎమ్మెల్యేగా గెలవాలనుకునే ప్రతీ ఒక్కరు ఈ ఓటు హక్కును కాపాడే అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలని సూచించారు. మీ ప్రతీ ప్రవర్తన రెండోసారి గెలుపుపై ప్రభావం చూపుతుందన్నారు. మీ వ్యక్తిగత పనితీరు మీ గెలుపు ఓటములను ప్రభావితం చేస్తుందని, సర్ అంశాన్ని సీరియస్ గా పరిగణనలోకి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# కల్లూరు గ్రామంలో గణంగా ఎడ్ల పొలాల అమావాస్య.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:



కోటగిరి ఉమ్మడి (కోటగిరి)మండలం పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామంలో ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య నిర్వహించారు హనుమాన్ మందిర్ చుట్టూ ట్రాక్టర్ల ఘనంగా శోభయాత్ర చేశారు.సర్పంచ్ రాంరెడ్డి, ఉపసర్పంచ్ దశరథ్, మాజీ సర్పంచ్ వోలే లింగప్ప, బసవంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, చిన్న రామగౌడ్, కే సాయిలు, లోనీ చిన్న సాయిగొండ, కుమ్మరి అంజయ్య, గోపి, మేత్రి కిరణ్, డి మక్కయ్య, జంగం రాసప్ప, జనార్ధన్ రెడ్డి, నీరడి సాయిలు, బీ. గంగాధర్ పటేల్, కాశినాథ్ పటేల్, రేవుల రాము. గురువారం నాటి ఎడ్ల పొలాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి.వ్యవసాయానికి, రైతు జీవితానికి వెన్నుముకగా నిలిచే ఎడ్లను పూజించే ఈ పండుగను గ్రామీణులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే రైతులు తమ ఎడ్లను శుభ్రంగా కడిగి, రంగురంగుల పూలు, నెమలి ఈకలతో అందంగా అలంకరించారు. గ్రామ వీధుల్లో ఎడ్లను ఊరేగిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండి, గ్రామం సుభిక్షంగా ఉండాలని నైవేద్యాలు సమర్పించారు.మన సంస్కృతీ సాంప్రదాయాలను కాపాడుకోవడంలో ఎడ్ల పొలాల పండుగ కీలకమని, కష్టపడి పనిచేసే పశువులను దైవంగా భావించడం మన గొప్పతనమని పేర్కొన్నారు. రైతులందరికీ పండుగ శుభాకాంక్షలు గ్రామ పెద్దలు, యువకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మట్టి వినాయకులనే ప్రతిష్టిద్దాం – పర్యావరణాన్ని పరిరక్షిద్దాం రాజయోగి డాక్టర్ చిక్కా దేవదాసు



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 10,**

వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకుంటూనే మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రపంచ పర్యావరణ, ప్రకృతి ప్రేమికుడు, శతాధిక అవార్డుల గ్రహీత రాజయోగి డాక్టర్ చిక్కా దేవదాసు దేశ ప్రజలకు పిలుపునిచ్చారు పారంపర్యంగా మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజించడం మన భారతీయ సంస్కృతిలో భాగమని మట్టి వినాయక విగ్రహాలు నీటిలో సులభంగా కలిసి పోవడంతో చెరువులు, కుంటలు, నదులు కలుషితం కాకుండా ఉంటాయని చిక్కా దేవదాసు అన్నారు

ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులకు, జలచరాలకు హాని కలిగే అవకాశం ఉందని అందువల్ల ప్రజలు మట్టి వినాయక విగ్రహాలని కొనుగోలు చేసి పూజించాలని, రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను నివారించాలని చిక్కా దేవదాసు కోరారు. వినాయకుని పండుగ రోజులలో ఇండ్లలో మండపాల వద్ద ప్రతి ఒక్కరూ చేనేత కండువాలు చేనేత దుస్తులు ధరించాలని, పర్యావరణహితమైన సహజ రంగులతో అలంకరించిన మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా స్థానిక కళాకారులు, ఉత్పత్తి కులాలకు కూడా ఉపాధి లభిస్తుందని చిక్కా దేవదాసు తెలిపారు.

మట్టి వినాయకుడు మన సంప్రదాయానికి ప్రతీక, పర్యావరణానికి రక్షణ కవచం కనుక భక్తి పేరుతో ప్రకృతికి హాని చేయకుండా, భక్తితో పాటు బాధ్యతను కూడా పాటించాలని మన చెరువులు, కుంటలు, నదులను పరిశుభ్రంగా ఉంచి భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలని చిక్కా దేవదాసు అన్నారు

## సికింద్రాబాద్ జిల్లా సెక్రటరీ రాజేందర్ యాదవ్
## రెండో ఫేస్ సార్ న్యూ ఓటర్లు ఫామ్ 6 డిస్ట్రిబ్యూషన్





**ట్రైన్ నెట్ న్యూస్ సికింద్రాబాదసెప్టెంబర్:10/09/2026**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -- సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ శ్రీ ర్యాల రాజేందర్ యాదవ్ ఈరోజు రెండో ఫేస్ కార్యక్రమం లో భాగంగా మెట్టుగూడ కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డిస్క్ ఎరుపాటు చేసి ఓటర్లు కి ఫార్మ్ 6 పంపిన చేసారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ డివిజన్ నాయకులు ప్రీథ్వీ రాజ్ గడ్డం మహేందర్ మరియు మహిళా నాయకురాలు రూత్ క్లారి, కస్తూరి, సంతోషి , సుజాత నిర్మల తదితరులు పాల్గొన్నారు

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై స్పష్టత...
## ఆశ్రమ పాఠశాలల పండిట్లు, పీఈటీల పోస్టుల అప్‌గ్రేడేషన్‌పై పరిశీలన

**శాసనమండలిలో సభ్యుల పలు ప్రశ్నలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమాధానం**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**

రాష్ట్రంలోని విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పండిట్లు, వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల పోస్టుల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించిన అంశాలపై సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలంగాణ శాసనమండలిలో గురువారం శాసన మండలి సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్సీలు తీన్మార్ మల్లన్న , తక్కెళ్ళపల్లి రవీందర్ రావ్, సత్యం నెలికంటి లేవనెత్తిన అంశాలకు మంత్రి అడ్లూరి వివరాలను వెల్లడించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిల పరిస్థితి గురించి ప్రస్తావిస్తూ.. 2025--26 విద్యా సంవత్సరం వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8,591.62 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేటు కళాశాలలు విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడానికి వారి నుంచి ఫీజులు వసూలు చేస్తున్నాయన్న అంశంపై సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి స్పందిస్తూ, అటువంటి పరిస్థితి లేదని స్పష్టం చేశారు. దీంతో అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై చర్యలకు సంబంధించిన తదుపరి ప్రశ్న ఉత్పన్నం కాదని తెలిపారు.

అలాగే ఎమ్మెల్సీలు శ్రీపాల్ రెడ్డి లేవనెత్తిన అంశం....పండిట్లు, పీఈటీల పోస్టుల అప్‌గ్రేడేషన్ , ఆశ్రమ పాఠశాలల్లోని పండిట్లు, పీఈటీల పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసే అంశంపై మంత్రి అడ్లూరి.. సమాధానం ఇస్తూ, ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై సాధ్యమైనంత త్వరగా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా రంగానికి సంబంధించిన సమస్యల పరిష్కారంతో పాటు ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బంది అంశాలపైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తూ చర్యలు తీసుకుంటోందని మంత్రి అడ్లూరి తెలిపారు.

## తెలుగు వర్సిటీ లో 50% రాయితీ తో పుస్తక ప్రదర్శన



**తెలుగు యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:**

తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతిపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు , పరిశోధకులకు , సాహిత్యాభిమానులకు ఉపయోగపడేలా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణల విభాగం 50 శాతం ప్రత్యేక రాయితీ తో పుస్తక ప్రదర్శన నిర్వహించనున్నారు. నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న తరతరాల తెలుగు జాతి మ్యూజియంలో ఈ పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.

సెప్టెంబరు 15 నుంచి అక్టోబరు 3 వరకు కొనసాగనున్న ఈ పుస్తక ప్రదర్శన కార్యాలయ పనిదినాలలో ప్రతిరోజు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పుస్తకాల విక్రయం ఉంటుందని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. ఈ ప్రదర్శనలో తెలుగు భాష, సాహిత్యం, చరిత్ర, సంస్కృతి, కళలు, జానపదం తదితర అంశాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండనున్నాయి. తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురించిన పుస్తకాలతో పాటు వివిధ అంశాలపై పరిశోధన చేసిన ప్రముఖుల సిద్ధాంత గ్రంథాల ప్రచురణలు కూడా విద్యార్థులు, పరిశోధకులకు ఉపయోగపడేలా ఒకే చోట లభ్యం కానున్నాయి. పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడంతో పాటు తెలుగు సాహిత్యాన్ని మరింత విస్తృతంగా పాఠకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు , హైదరాబాద్ నగరంలోని తెలుగు సాహిత్యాభిమానులు, విద్యార్థులు, పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేశారు.

## వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు10:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం గురువారం రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో రజక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగడి ప్రదేశంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శి పైళ్ళ ప్రశాంత్, ఎలిమినేటి నరేష్, రజక సంఘం రాష్ట్ర నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య, మాజీ అధ్యక్షులు వెలిమేకన్నె సత్యనారాయణ, ఐలమ్మ విగ్రహ నిర్వహణ కమిటీ చైర్మన్ ఎలిమినేటి నగేష్, సీనియర్ జర్నలిస్ట్



ఎలిమినేటి జహంగీర్,రజక సంఘం సభ్యులు యాదయ్య, కరకయ్య,మల్లయ్య,రాములు, శంకరయ్య, స్వామి,సత్తయ్య, ఉప్పలయ్య, పుల్లయ్య,శ్రీను, కిష్టయ్య,శాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత భవన్ లా "బాలభవన్"
## నిద్రపోతూ హాయిగా సేదతీరుతున్న టీచర్లు

**-పర్మనెంట్ ఎంప్లాయిస్ ని పక్కన పెట్టి పని కల్పించని డైరెక్టర్**
**-అనర్హులకు అకౌంట్స్ అప్పచెప్పిన డైరెక్టర్**









**హైదరాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:**

బాల బాలికలకు లలితకళలలో శిక్షణ ఇచ్చే జవహర్ బాలభవన్ సబ్జెక్టు స్కూల్ టీచర్ లకు పునరావాస కేంద్రంలా తయారయ్యింది. నగరం నడిబొడ్డున అసెంబ్లీకి కూతవేటు దూరంలో ఉన్న బాలభవన్ లో ఉపాధ్యాయులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థులకు సంగీతం, నాట్యం, చిత్రలేఖనం వంటి తదితర అంశాల్లో శిక్షణ ఇచ్చేందుకు బాల భవన్లు ఏర్పడ్డాయి. ఆయా రంగాల్లో నియమించబడిన టీచర్లు మాత్రమే వీరికి శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. కానీ అందుకు విరుద్ధంగా హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న జిల్లాలో పనిచేసే సబ్జెక్టు టీచర్లు తమ రాజకీయ పలుకుబడితో అనారోగ్య కారణాలు చూపించి డిప్యుటేషన్పై లలిత కళల్లో అర్హత లేకున్నా వారు బాలభవన్ లో పనిచేస్తున్నారు. మ్యాథ్స్, సైన్సు, సోషల్ పాఠాలు చెప్పే టీచర్లను తీసుకువచ్చి సంగీతం, నాట్యం, చిత్రలేఖనంలలో విద్యార్థులకు బోధిస్తున్నారు. అసలు వారికి లలిత కళల్లో ఏమి చెప్పాలో టీచర్లకు తెలియక ఉదయం నుండి సాయంత్రం వరకు బాలభవన్ లో హాయిగా విశ్రాంతి తీసుకుంటున్నారు. వేలకు వేలు జీతాలు తీసుకుంటూ అటు జిల్లాలో ఉండే విద్యార్థులకు పాఠాలు చెప్పక, ఇటు బాలభవన్లో ఉండే విద్యార్థులకు ఏమి చెప్పాలో తెలియక ఖాళీగా ఉంటూ సేద తీరుతూ కాలక్షేపం చేస్తున్నారు.

ఆఖరుకు బాలభవన్కు విద్యార్థులు రావడమే మానేశారు. ఇవన్నీ బాలభవన్ కు ఇన్చార్జి డైరెక్టర్ గా ఉన్న విజయబాయి ముందే జరగడం గమనార్హం. ఇవన్నీ డైరెక్టర్ కు తెలిసినా మిన్నకుండిపోవడం విస్మయానికి గురిచేస్తోంది. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటల్లో కూడా రాణించాలని ప్రభుత్వం కృషి చేస్తోంటే స్వయానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న విద్యాశాఖలోని బాల భవన్లో నిద్రావస్త రాజ్యమేలుతోంది. బాల భవన్ డైరెక్టర్ అసమర్థత వల్ల జిల్లాల్లో ఉండే బాలభవన్ లు పతనావస్థకు చేరాయి. కళాసంస్థ అయినా జవహర్ బాలభవన్ లో స్కూల్ టీచర్ కి ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్ లో డిప్యుటేషన్ పై వచ్చిన టీచర్ వల్ల ఎన్నో తప్పులు జరుగుతున్న డైరెక్టర్ మాత్రం డిప్యుటేషన్ టీచర్కే వత్తాసు పలుకుతూ బాల భవన్ ను అభాసుపాలు చేస్తోంది. ఈ డైరెక్టర్ అసమర్థత వల్ల వనపర్తి, మహబూబ్ నగర్ బాలకేంద్రాల భవనాలు ఇతర శాఖల వారు హస్తగతం చేసుకున్న అపవాదు కూడా ఉంది. విద్యార్థులు ఉన్నా టీచర్ లు లేక సికింద్రాబాద్, ఓల్డ్ సిటీ బాలభవన్ లు ఇప్పటికే మూతపడ్డాయి. ఖమ్మం బాలభవన్ లో డాన్స్ మాస్టర్ గత 4 ఏళ్లుగా రాకున్నా ఎలాంటి పనిష్మెంట్ ఇవ్వకపోగా వారికి డైరెక్టర్ వత్తాసు పలుకుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సీనియారిటీ లేకున్నా కూకట్ పల్లి బాలకేంద్రానికి పార్ట్ టైం నుండి ఫుల్ టైం పోస్ట్ ఇవ్వటానికి డైరెక్టర్ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిసింది. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా తన ఇష్టారాజ్యంగా డైరెక్టర్ వ్యవహరిస్తున్నదన్న విమర్శలు ఉన్నాయి. గతంలో ఇక్కడ పనిచేసిన రామచంద్ర అనే స్టెనోగ్రాఫర్ తప్పుడు సర్టిఫికేట్స్ ఇచ్చి సీనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ తీసుకోగా ప్రభుత్వం ఇతడిని ఉద్యోగం నుండి సస్పెండ్ చేసింది. తిరిగి అతడిని ఉద్యోగంలోకి తీసుకోవాలనే ఉద్యేశ్యంతో డైరెక్టర్ విజయలక్ష్మిబాయి ప్రయత్నాలు సాగిస్తోందని విశ్వసనీయ సమాచారం. సస్పెండ్ అయిన రాంచందర్ 22 లక్షల వేతనాన్ని తీసుకున్న విషయం కోర్ట్ కి కాని ప్రభుత్వానికి గాని తెలియపరచకుండా అలసత్వం వహించి మళ్లీ ఉద్యోగం లో చేర్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. అస్సలు బాలభవన్ కు సంబంధం లేని టీచర్లకు యేండ్లకు యేండ్లు డిప్యుటేషన్ ఇచ్చుకుంటూ డైరెక్టర్ విజయలక్ష్మిబాయి అన్నీ తానై వ్యవహరిస్తుశీదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలభవన్ కు చెందిన క్యాంటీన్ డబ్బులు కూడా ఎస్టాబ్లిష్మెంట్ ఇంచార్జ్ ఆమె సొంత అకౌంట్లో వేయించుకుంటుందని, దీని ద్వారా బాల భవన్ కు రావలసిన ఆదాయానికి గండి పడుతోందని ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఆ క్యాంటీన్ ని తీసివేయడం గమనార్హం.

ఇటీవల తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతాదయాకర్ రెడ్డి జవహర్ బాల భవన్ ను ఆకస్మికంగా సందర్శించడంతో పలు విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఓ ఉపాధ్యాయురాలి సీతా దయాకర్ రెడ్డి ఒక ప్రశ్న వేయగా ఆమె బదులుయిచ్చిన సమాధానంతో ఆశ్చర్యం పోవడం ఆమె వంతు అయింది. ఇంత దారుణమైన పరిస్థితులు బాలభవన్ లో దాపురించాయని సీతా దయాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.

ఎస్. విజయలక్ష్మి (బాలభవన్ డైరెక్టర్)

ప్రియదర్శిని ఆడిటోరియం త్వరలోనే అందుబాటులోకి వస్తుంది. కళల్లో ప్రావీణ్యం కలిగిన ఉద్యోగులు ఉన్నారు. ఎలాంటి సిబ్బంది కొరత లేదు. ఆరోపణలు అవాస్తవం.

## ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు :మంత్రి రాజనర్సింహ



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకంను అమలు చేస్తున్నామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ అంశంపై గురువారం శాసన మండలిలో ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. జూలై 17 నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చిందని మంత్రి తెలిపారు. చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన నూతన ఈహెచ్ఎస్ ట్రస్ట్ (ఈహెచ్‌సీటీ) ఏర్పాటు చేశామని చెప్పారు. 30 మంది సభ్యులతో ఉన్న ఈ ట్రస్ట్‌లో ఉద్యోగ సంఘాల నుంచి 10 మంది, పెన్షనర్ సంఘాల నుంచి 3 మంది, ప్రభుత్వం నుంచి 16 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు.

**నెలకు రూ.88 కోట్ల నిధులు**

ఉద్యోగులు, పెన్షనర్లు తమ బేసిక్ పే/చివరిగా పొందిన పెన్షన్‌లో 1.5 శాతం చొప్పున నెలకు చెల్లిస్తుండగా, అంతే మొత్తాన్ని ప్రభుత్వం కూడా ఇస్తోందని మంత్రి తెలిపారు. ఉద్యోగులు, పెన్షనర్ల నుంచి నెలకు రూ.44 కోట్లు, ప్రభుత్వం నుంచి మరో రూ.44 కోట్లు కలిపి నెలకు రూ.88 కోట్లు సమకూరుతున్నాయని చెప్పారు. ఈ పథకానికి ఏడాదికి రూ.1,056 కోట్ల బడ్జెట్ ఉందని తెలిపారు.

**921 ఆసుపత్రుల్లో వైద్యం**

నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద 921 ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇందులో 114 ప్రభుత్వ, 807 ప్రైవేట్ ఆసుపత్రులు ఉన్నాయని చెప్పారు.

**37 వెల్‌నెస్ కేంద్రాల ఏర్పాటు**

ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ఓపీ వైద్యం, వైద్య పరీక్షలు, మందులు అందించేందుకు ప్రస్తుతం 12 జిల్లాల్లో 12 వెల్‌నెస్ కేంద్రాలు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. మరో 25 వెల్‌నెస్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఇందులో 21 జిల్లాల్లో, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరిలో అధిక రద్దీ ఉన్న ప్రాంతాల్లో మరో 4 కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీంతో మొత్తం వెల్‌నెస్ కేంద్రాల సంఖ్య 37కు చేరుతుందని చెప్పారు. ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్లు

పథకం ప్రారంభమైన తర్వాత ఇప్పటివరకు 8,511 కేసులకు రూ.55.14 కోట్ల ప్రీ-ఆథరైజేషన్ ఇచ్చామని మంత్రి తెలిపారు. 17 లక్షలకు పైగా లబ్ధిదారులు

నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిధిలో 17 లక్షలకు పైగా లబ్ధిదారులు ఉన్నారని మంత్రి తెలిపారు. అర్హులైన వారికి డిజిటల్ ఆరోగ్య కార్డులను వెబ్ పోర్టల్ ద్వారా జారీ చేస్తున్నామని చెప్పారు. ఓటీపీ ద్వారా స్వయంగా హెల్త్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. అందరికీ హెల్త్ కార్డులు ఇస్తామని, ఉద్యోగులు కోరుకున్న విధంగా ఆరోగ్య సేవలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని యువత కొనసాగించాలి: మంత్రి వాకిటి శ్రీహరి
## అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటమే ఐలమ్మకు నిజమైన నివాళి

**రవీంద్రభారతిలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్**



**రవీంద్ర భారతి, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**

ప్రజా ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి దిశగా తీసుకెళ్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, బహుజనుల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు వి.హనుమంతరావు, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి మంత్రులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చాకలి ఐలమ్మ సేవలను, పోరాట స్ఫూర్తిని గౌరవిస్తూ మెడికల్ కాలేజీకి ఆమె పేరు పెట్టామని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణనలో బీసీల జనాభా లెక్కలను కూడా తేల్చాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయం జరగాలంటే కచ్చితమైన గణాంకాలు అవసరమని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ బహుజనుల కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకురాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సామాజిక అన్యాయాన్ని, దోపిడీని, పెత్తందారీ వ్యవస్థను ఎదిరించి పేదలు, బలహీన వర్గాల పక్షాన నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మహనీయుల జయంతులు, వర్ధంతులను నిర్వహించడం మాత్రమే కాకుండా వారి పోరాట స్ఫూర్తిని నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. సర్వాయి పాపన్న, పండగ సాయన్న, చాకలి ఐలమ్మ వంటి మహనీయులు అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. సమాజం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ నేటికీ వివక్ష కొనసాగుతుండటం అత్యంత బాధాకరమన్నారు. సామాజిక అసమానతలు పూర్తిగా తొలగిపోయే వరకు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. చాకలి ఐలమ్మ చూపిన ధైర్యం, ఆత్మగౌరవం, పోరాట పటిమను ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

శుక్రవారం ,సెప్టెంబర్,11, 2026

www.trinetnews.com

## పుల్లాయగూడెంలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు10:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయగూడెం గ్రామం మహిళా సంఘాలకు సొంత భవనం కల్పించే దిశగా గ్రామంలో కీలక అడుగు పడింది. గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి గురువారం రోజు సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి స్థలాన్ని మాజీ సర్పంచ్ పెసరు గిరిజ గోపాల్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ మల్లేష్,ఉప సర్పంచ్ తండ రమేష్ గౌడ్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,వార్డు సభ్యులు,గ్రామస్తులు,మహిళా సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఖప్రాయిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ దశమ్మకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ (గ్రాష్ట్రణ) పట్టా ప్రధానం





**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు10:**

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయిపల్లి గ్రామానికి చెందిన బుంగా దశమ్మ పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఈ స్నాతకోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు డాక్టర్ కృష్ణ ఎల్లా, విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ తదితరుల చేతుల మీదుగా ఆమె ఈపట్టాను స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ దశమ్మ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయం చరిత్ర విభాగం నుండి ప్రొఫెసర్ బి. లావణ్య పర్యవేక్షణలో పీహెచ్‌డీ పట్టా పొందడం తనకు అత్యంత సంతోషాన్నిస్తోందని పేర్కొన్నారు. తన ఈ సాధనలో ఎంతో సహకరించిన తల్లిదండ్రులు కీర్తిశేషులు బుంగా వెంకయ్య మరియు మణెమ్మలకు, తన భర్త ఆకుల శ్యాంసుందర్‌కు, ఇతర కుటుంబ సభ్యులకు, అలాగే తోడ్పాటునందించిన అధ్యాపకులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దళితులు తాకిన ఫామ్ హౌస్ నేల మలినమైందని పసుపు నీళ్లుజల్లించిన కెసిఆర్ దళితులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు10:**



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో ప్రతిపక్ష పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అండ్ ఎమ్మెల్సీలు నల్ల టీ షర్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి అసెంబ్లీ ప్రాంగణంలోకి వెళ్తున్న వారిని అడ్డుకున్న పోలీస్ వాళ్లపై దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగి దౌర్జన్యానికి పాల్పడుతూ అదే సమయంలో శాసనసభాపతి అయిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని కూడా అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును బర్తరపు చేయాలని తెలంగాణ వ్యాప్తంగా దళితులు రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమం చేస్తున్న సందర్భంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మాల మాదిగలు ఏకమై కేసీఆర్ ఫామ్ ముట్టడించి మీరు ఆ సంఘటనకు బాధ్యత వహించాలని నిరసన కార్యక్రమం చేసిన సందర్భంలో చేసి వెళ్లిపోయిన తర్వాత దళితులు తాకిన ఫామ్ హౌస్ ప్రాంగణం అపవిత్రమైందని పసుపు నీళ్లతోశుద్ధి చేయించడం అంటరానితనాన్ని పెంచి పోషించడమేనని వారు విమర్శించారు. ఎందుకంటే కెసిఆర్ కు దళితులపై ఉన్నది ప్రేమ కాదు వివక్షానీ అర్థమైతుంది అన్నారు. ఎందుకంటే తెలంగాణ వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయలేదు. దళితులను వంచించి మోసం చేయటానికి ఇది నిదర్శనమని వారన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ పత్రిక ముఖంగా దళితులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేదంటే జిల్లావ్యాప్తంగా మాల మాదిగలు ఏకమై దిష్టిబొమ్మలు తగలపెడతామని మరొకసారి కెసిఆర్ ఫామ్ హౌస్ ను వేలాది మందితో ముట్టడిస్తామని తెలియజేశారు.

## మహాత్మా జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల కళాశాలను సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి





**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు10:**

విద్యార్థులకుఆరోగ్యకరమైనవాతావరణాన్నికల్పించడంతోపాటు మంచి విద్యను కూడాఅందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సందర్శించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని అందులో ఇంటర్మీడియట్ మరియు పాఠశాల స్థాయిలో చదువుతున్న విద్యార్థుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విధులకు క్రమం తప్పకుండా హాజరవుతున్నారా అనే విషయాలను కూడా పరిశీలించారు. స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసిన కలెక్టర్, నిల్వ ఉన్న ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేదీలను పరిశీలించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా తెలుసుకొని, గురువారం రోజు అందించనున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలో చదివే విద్యార్థిని ఈశ్వ జాతీయ స్థాయి సైయిలింగ్ క్రీడల్లో పాల్గొన్న విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆమెతో ప్రత్యేకంగా మాట్లాడారు. సైయిలింగ్ క్రీడను ఎంచుకోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో అంతర్జాతీయ స్థాయిలో సైయిలింగ్‌లో పాల్గొనాలనే తన ఆకాంక్షను విద్యార్థిని కలెక్టర్‌కు తెలిపారు. ఇందుకు అవసరమైన సహాయం, సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ మాధవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన కేదాసి మోహన్ మాదిగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు



**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు10:**

ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగకి,నూతనంగా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులు అయిన కేదాసి మోహన్ మాదిగకి గురువారం రోజు హైదరాబాద్ ఒక ప్రైవేట్ హోటల్లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర నాయకులు బోట్ల శంకర్ మాదిగ,మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాదిగ.

## ఫ్లోటింగ్ సోలార్‌పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి రిజర్వాయర్లపై ప్లాంట్ల ఏర్పాటుకు కసరత్తు-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**



రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సౌర, ఫ్లోటింగ్ సోలార్, ఇతర సంప్రదాయేతర ఇంధన వనరులను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకుప్రభుత్వంచర్యలుచేపడుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో తెలిపారు. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుపై విద్యుత్, నీటిపారుదల శాఖలు సంయుక్తంగా అధ్యయనం చేస్తున్నాయని అన్నారు. దీనిపై త్వరలో స్పష్టమైన ప్రకటన చేస్తామని ఆయన చెప్పారు. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులకు సంబంధించి గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉప ముఖ్యమంత్రి సోదాహరణంగా చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రధాన, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. నాగార్జునసాగర్,శ్రీశైలం,పులిచింత, శ్రీరాంసాగర్, శ్రీపాద ఎల్లంపల్లి, దేవాదుల, కొమురంభీం, పాలేరు, వైరా, మల్లన్నసాగర్, ఎల్ఎండీ, మిడ్‌మానేరు, పోచారం వంటి జలాశయాలను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు.

**అదనపు వ్యయమే ప్రధాన సవాల్:**

సాధారణ సోలార్ ప్రాజెక్టులతో పోలిస్తే ఫ్లోటింగ్ సోలార్ ఏర్పాటుకు అధిక వ్యయం అవుతుందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) కింద మెగావాట్‌కు రూ.కోటి వరకు సహాయం అందించే పథకాన్ని ప్రకటించినప్పటికీ అందులో కొన్ని ఇబ్బందులున్నాయని చెప్పారు.

ప్రధానంగా దేశీయంగా తయారైన పరికరాలనే ఉపయోగించాలనే కేంద్ర నిబంధనల కారణంగా మెగావాట్‌కు సుమారు రూ.1.30 కోట్ల వరకు అదనపు భారం పడుతోందని వివరించారు. కేంద్రం విధించిన నిబంధనలను సడలిస్తే ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులపై పెట్టుబడిదారుల్లో మరింత ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారులను ప్రోత్సహించి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోందని ఆయన శాసనసభకు చెప్పారు.

**18,543 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్:**

రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని శాసనసభకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ సుమారు 15 వేల మెగావాట్లు ఉండగా.. సెప్టెంబర్ 9 నాటికి అది 19వేల మెగావాట్లకు చేరిందని చెప్పారు. పారిశ్రామిక వృద్ధి, ప్రజల కొనుగోలు శక్తి పెరగడం వంటి కారణాలతో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని ఆయన వివరించారు. పెరుగుతున్న డిమాండ్ రాష్ట్ర అభివృద్ధికి సానుకూల సంకేతమే అయినప్పటికీ, అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థలను సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.

**ఏడాదికి రూ.19 వేల కోట్ల సబ్సిడీ:**

వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం ఏడాదికి సుమారు రూ.14 వేల కోట్ల సబ్సిడీ భరిస్తోందని డిప్యూటీ సీఎం చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా సుమారు 55 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కల్పిస్తున్నామన్నారు. దీనికి మరో రూ.5 వేల కోట్ల వరకు వ్యయం అవుతోందన్నారు. మొత్తంగా దాదాపు రూ.19 వేల కోట్లను ఏటా విద్యుత్ సబ్సిడీల కోసం ప్రభుత్వం వెచ్చిస్తోందని ఆయన సభకు తెలిపారు. భవిష్యత్తులో ఈ భారాన్ని తగ్గించుకుంటూనే ప్రజలకు ఉచిత విద్యుత్ అందించే విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం సోలార్ విద్యుత్, పంప్డ్ స్టోరేజ్ వంటి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నామన్నారు.

**80 గ్రామాల సోలరైజేషన్:**

అమ్రాబాద్ గిరిజన ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. సుమారు 80 గ్రామాలను పూర్తిగా సోలరైజ్ చేసి, అక్కడ మైక్రో గ్రిడ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసి, మైక్రో గ్రిడ్ ద్వారా విద్యుత్ వినియోగించే విధానాన్ని అమలు చేయాలని యోచిస్తున్నామన్నారు.

**ఇందిరా సౌర గిరి జల వికాసం:**

గిరిజన ప్రాంతాల్లో భూమి లేని నిరుపేద కుటుంబాలకు ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ కింద గతంలో పంపిణీ చేసిన సుమారు 6.70 లక్షల ఎకరాలను కూడా సౌర విద్యుత్ ప్రోత్సాహానికి వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. 'ఇందిరా సౌర గిరి జల వికాసం' పేరుతో పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అవకాశం ఉన్నచోట సోలరైజేషన్, ఫ్లోటింగ్ సోలార్‌ను ప్రోత్సహిస్తామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టులు, ముఖ్యంగా మంథని నియోజకవర్గంలోని కాటారం, మహాముత్తారం వంటి ప్రాంతాల్లోనూ అధ్యయనాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

**సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు రైతులు ముందుకు రావాలి:**

రైతులు, ప్రజలు సౌర విద్యుత్ ఉత్పత్తిపై అవగాహన పెంచుకోవాలని భట్టి విక్రమార్క కోరారు. తమ తమ గ్రామాల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని రైతులకు ఎమ్మెల్యేలు అవగాహన కల్పించాలని సూచించారు. పెద్ద ఎత్తున దరఖాస్తులు వచ్చేలా ప్రజలను ప్రోత్సహించాలని ఎమ్మెల్యేలకు ఉప ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఇష్టారీతిన దుబారా ఖర్చులు ఓ ఇంజనీర్ కాంట్రాక్టర్ అవతారం రినోవేషన్ పేరిట కోట్లాది రూపాలతోకార్పొరేట్ స్థాయిలో చాంబర్స్ ఏర్పాటు




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 10:**

జీహెచ్ఎంసీ లో ఉద్యోగులు, కార్మికులతో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు, కాంట్రాక్టర్లకు అభివృద్ధి. మెయింటెనెన్స్ పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించేందుకు అధికారులు నానా తంటాలు పడుతున్నారు. అనవసర ఖర్చులను కంట్రోల్ చేయడం లేదన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. జీహెచ్ఎంసీలోకి డిప్యుటేషన్లపై వచ్చే అధికారులకు కోట్లాది రూపాయలు వెచ్చించి, కార్పొరేట్ స్థాయిలో ఛాంబర్లను ఏర్పాటు చేయడం విమర్శలకు దారితీస్తోంది. బిల్డింగ్ మెయింటెనెన్స్ విభాగంలో దశాబ్దాలుగా తిష్ట వేసిన ఓ ఇంజినీర్ తరుచూ ప్రతిపాదనలుతయారు చేస్తున్నా, ఉన్నతాధికారులు ఆర్థిక సంక్షోభం కొనసాగుతున్న సమయంలో గుడ్డిగా మంజూరీలిస్తున్నట్లు సమాచారం. పనులు కూడా సదరు ఇంజినీర్ బినామీలే చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ రకంగా ప్రతి ఏటా సుమారు రూ.10 కోట్ల వరకు రెనోవేషన్ పేరిట ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఆర్థిక సంక్షోభం సమయంలో ఈ వ్యయభారం అవసరమా అని కొందరు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏడాది పొడువునా ప్రధాన కార్యాలయం లో ఎక్కడో ఓ చోట రెనోవేషన్ పనులను మంజూరు చేయించుకుంటూ పనులు కొనసాగిస్తున్న ఓ ఇంజినీర్ కోట్లాది రూపాయల అక్రమార్జనకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. కనిష్టంగా మూడేళ్లు, గరిష్టంగా నాలుగేళ్ల పాటు డిప్యుటేషన్పై విధులు నిర్వర్తించే వివిధ విభాగాధిపతులు, అదనపు కమిషనర్ల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి, అధికారులకు నచ్చిన విధంగా చాంబర్ల రెనోవేషన్ పనులను కొనసాగిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం మూడో అంతస్తులోని ఇద్దరు అదనపు కమిషనర్ల ఛాంబర్లను రెనోవేట్ చేసిన అధికారులు.. ఇప్పుడు రెండో అంతస్తులోని ఫైనాన్షియల్ అడ్వైజర్ ఛాంబర్ను కూడా కోట్లాది రూపాయలు వెచ్చించి కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఛాంబర్ల రెనోవేషన్ పనులు పూర్తయ్యే దశలో అధికారుల వాస్తు సెంటిమెంట్లో అదనంగా మరిన్ని పనులు కూడా చేపట్టాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఫైనాన్షియల్ అడ్వైజర్ ఛాంబర్ను బిల్లుల కోసం కాంట్రాక్టర్లు మినహా ఉన్నతాధికారులు గానీ, సందర్శకులు గానీ ఎవరూ పెద్దగా సందర్శించరు. సందర్శకులు ఎక్కువగా రాకపోకలు సాగించే చీఫ్ మెడికల్ ఆఫీసర్, అదనపు కమిషనర్ (శానిటేషన్), 6వ అంతస్తులోని మెయింటెనెన్స్, ప్రాజెక్టుల విభాగం సూపరింటెండెంట్ఇంజినీర్లఛాంబర్లు దశాబ్దాలుగా అరకొర వసతుల మధ్యనే కొనసాగుతున్నాయి. 5వ అంతస్తులోని చీఫ్ ఇంజినీర్ ఆఫీస్ కార్పొరేట్ లుక్ ఉండగా, 6వ అంతస్తులోని ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఏ ఛాంబర్ను కూడా ఇప్పటి వరకు రినోవేట్ చేయకపోవడంతో పాత లుక్ నే దర్శనమిస్తున్నాయి. దీనికి తోడు ప్రస్తుతం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఏ యూనియన్ కూడా గుర్తింపు చెల్లుబాటు లో లేకపోయినా, యూనియన్లు అడగడమే ఆలస్యం యూనియన్ల ఆఫీస్ రెనోవేషన్కు కూడా అధికారులు మంజూరీలివ్వడం చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్లో రెనోవేషన్ పనులు చేపట్టిన కొద్ది నెలలకే వర్షపు నీరు లీకేజీ అయ్యేలా నాసిరకం పనులు చేపట్టిన సదరు ఇంజినీర్ రూపకల్పన చేసిన ప్రతి ప్రతిపాదనకు అధికారులు గుడ్డిగా మంజూరీఇవ్వడంవెనకా అసలు ఆంతర్యమేంటన్న ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటి వరకు మూడు, నాలుగు, రెండో అంతస్తుల్లో రెనొవేట్ చేసిన ఛాంబర్లు అప్పట్లో అదనపు కమిషనర్లుగా విధులు నిర్వహించిన క్యాడర్, నాన్ క్యాడర్ ఆఫీ సర్లకు ఛాంబర్ల రెనొవేషన్ కలిసి రాలేదు. అదనపు కమిషనర్గా విధులు నిర్వహించిన అనురాగ్ జయంతి ఛాంబర్ నాలుగో అంత స్తులో ఉండేది. కార్పొరేట్ స్థాయిలో ఆయన ఛాంబర్ను రెనోవేట్ చేయగానే ఆయనకు జీహెచ్ఎంసీ నుంచి బదిలీ అయింది. అలాగే గతంలో మూడో అంతస్తులోని అదనపు కమిషనర్ (ఫైనాన్స్)గా విధులు నిర్వర్తించిన గీ తారాధిక ఛాంబర్ను కూడా రెనోవేట్ చేసిన వెంటనే ఆమెను మరో విభాగానికి బదిలీ అయ్యారు. కొన్ని రోజులు ఏ విభాగాన్ని కే టాయించకుండా పక్కన బెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. జీహెచ్ఎంసీ విభజించక ముందు ఇదే మూడో అంతస్తులోని అదనపు కమిషనర్ ఛాంబర్ను వినియోగించిన, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ సృజన కూడా కొద్ది రోజులు మాత్రమే ఈ చాంబర్ లోవిధులు నిర్వర్తించి, ఫిబ్రవరి 11 నుంచి సైబరాబాద్ కమిషనర్ గా నియమితులయ్యారు.

**స్క్రాప్ను కూడా వదలరా?**

పొడువునా జరిగే ఛాంబర్ల రెనోవేషన్తో ఖరీదైన ఫర్నిచర్ , కంప్యూటర్లు, ఇతర సామాగ్రి స్క్రాప్ మారుతున్నది. నిబంధనల ప్రకారం ఈ స్క్రాప్కు టెండర్ల ప్రక్రియ చేపట్టి, డిస్పోజ్ చేయాల్సి ఉండగా, మెయింటెనెన్స్ విభాగం అధికారులు ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టకుండా గడిచిన కొద్ది రోజుల నుంచి స్క్రాప్ను తరలిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్క్రాప్ తరలింపునకు సంబంధించి మెయింటెనెన్స్ విభాగానికి చెందిన ఓ ఇంజినీర్ను ప్రశ్నించగా, అంతా రూల్స్ ప్రకారమే జరుగుతున్నదని, టెండర్ల ప్రక్రియకూడా చేపట్టామని సమాధానమిస్తున్నారు. కానీ, అందుకు సంబంధించి ఎలాంటి పత్రాలు గానీ, డాక్యుమెంట్లను గానీ సమర్పించడం లేదు. దాదాపు నెల రోజుల నుంచి సదరు ఇంజినీర్ అంతా రూల్స్ ప్రకారమే జరుగుతుందంటూ సమాధానం చెబుతూ దాటవేయడం గమనార్హం.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న సిపిఐ మండల నాయకులు

**ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు10:**



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం కేంద్రంలోని బస్టాండ్ చౌరాస్తా వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు నివాళులు అర్పించిన సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం. వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిర్భయంగా పోరాడి దేశానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ. ఉద్యమం నేత చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో కృష్ణ, ప్రవీణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక








శుక్రవారం ,సెప్టెంబర్,11, 2026

www.trinetnews.com


## ఘనంగా చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సర్పంచ్ కొంపల్లి సైదులు ఆధ్వర్యంలో నివాళులు

**నల్లగొండ, అమ్మనబోలు, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:**
చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొంపల్లి సైదులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు బసాని శంకరయ్య, శివ, శ్రావణ్, హరీష్, సతీష్, సాయి, మల్లేష్,



సాయి కుమార్, సాయి ప్రసాద్, శ్రీనివాస్, బసాని మల్లేష్ (జానయ్య కుమారుడు), పైళ్ల నవీన్ తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మకు నివాళులర్పించారు.

## వర్షాల కోసం గ్రామదేవతలకు పూజలు



**మహబూబాబాద్ జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:**
గంగారం మండల కేంద్రంలో గురువారం రైతులు వానలు కురవాలని పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలకు పూజలు. పాలాభిషేకాలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఎల్నీనో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతులు వేసుకున్న మొక్కజొన్న ప్రత్తి వరి కంది వంటి పంటలు ఎండిపోతున్నాయి. ఏజెన్సీ మండలమైన గంగారంలో ఏడాది తొలకరిలో కొంతవరకు వర్షాలు కురవడంతో రైతులు ఆశాభావంతో పంటలు వేసుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలకు పంటలు ఏపుగా పెరిగి రైతుల్లో ఆశలు పెరిగాయి. గత వారం పది రోజులుగా ఒక్క చినుకు కూడా పడకపోవడంతో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంటకు రెండవ దఫా యూరియా వేస్తే తలపువ్వు పీసులు వేసే సమయంలో వర్షం పూర్తిగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీంతో రైతులు తాము నమ్మిన దేవుళ్లను కొలుస్తూ పూజలు చేస్తున్నారు. గంగారం మండల కేంద్రంలో గంగారం రైతులు స్థానికంగా ఉన్న గ్రామ దేవతలైన బొడ్రాయి ముత్యాలమ్మ ఆంజనేయస్వామి శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో బిందెలతో నీళ్లు పోసి పాలాభిషేకాలు చేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.

## మట్టి వినాయకులను పంపిణి చేసిన చైర్మన్ పత్యనాయక్.

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:**
అమంగల్ మున్సిపాలిటీ నుండి ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్.పత్య నాయక్ మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణాన్ని కాపాడి కాలుష్యం నివారించాలని చెప్పడం జరిగింది ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నుంచి చేసిన విగ్రహాల నుండి రసాయనాలు చెరువులలో కలిసి చెరువులో నివసించే చిన్న చిన్న జీవరాసులు చనిపోయి రసాయనాలు నీళ్లు తాగిన చాపలు తిన్న వారు అనారోగ్యాలు తెచ్చుకుంటారని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం మున్సిపాలిటీ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి.వైస్ చైర్మన్ గీతా చారి గారు కౌన్సిలర్లు



మొక్తాల వెంకటయ్య. అనూష శ్రీశైలం.మున్సిపాలిటీ సిబ్బంది వివిధ పార్టీల నాయకులు కుమార్ ధోని సురేష్ వెంకటేష్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శివ శంకర మహామాయ దేవాలయంలో ప్రత్యేక పూజలు అన్నప్రసాద వివరణ.



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 10:**
ఉప్పల్ పరిధిలోని శ్రీ శివ శంకర మహా మాయి దేవాలయం, ఉప్పల్ లోఅధిక జేష్ఠ మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది ,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పొజి బలవంత చారి,బిక్షపతి,శ్రీనివాస్,చోల్లేటి శ్రీనివాస్,శ్రీధర చారి పాలేర్ల గోపి,శామీర్ పేట హనుమంత్ రెడ్డి,మామిళ్ళ మల్లేష్,కృష్ణరెడ్డి,



గొంది ప్రశాంత్ రెడ్డి, జగన్,నర్సింహా రెడ్డి,అభిరామ్,గుమిడెల్లి కృష్ణ, గురువయ్య గౌడ్,నవీన్,ముదుగొండ రావి,,ప్రవీణ్ రెడ్డి, నర్సింహా రావు,కొత్తకొండ రమేష్,మహేష్,జగన్,బిక్షపతి, రామ్‌ప్రకాష్,గోపి చారి,పసుపు నేటిరమేష్,వెంకటయ్య ,కుమార్,భాస్కర్ చారి,నవీన్ గౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,ప్రశాంత్ కుమార్,పవన్ కుమార్,భవానిశంకర్ ,సంతోష్‌కుమార్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను, శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యది గౌడ్,వెంకటేష్‌తదితర భక్తులు పాల్గొన్నారు.









## ఈ రోజు శ్రీ త్యాగరాయగానసభ లో జరిగిన కార్యక్రమాలు













**హైదరాబాద్, చిక్కడపల్లి,ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 10 :**
ఈ కార్యక్రమాలు అనికూడా trinet live మరియు ganasabha tv యూట్యూబ్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం జరిగాయి

## భారతీయ సంస్కృతికి ప్రపంచ వేదికపై ఘన గౌరవం.. వారసత్వ పరిరక్షణకు కొత్త ఊపు!”



**ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 10 :**

**1. అమెరికా నుంచి భారత్‌కు 1,400కు పైగా పురాతన కళాఖండాలు తిరిగి రాక**

భారతదేశానికి చెందిన శతాబ్దాల నాటి విలువైన పురావస్తు కళాఖండాలను అమెరికా తిరిగి భారత్‌కు అప్పగించేందుకు ముందుకొచ్చింది. వీటిలో మధ్యప్రదేశ్‌కు చెందిన శిల్పం, రాజస్థాన్‌కు చెందిన తానేసర్ మాతృదేవి విగ్రహం వంటి చారిత్రక వస్తువులు ఉన్నాయి. భారత సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలో ఇది కీలక ముందడుగుగా కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**2. సారనాథ్‌కు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రాచీన బౌద్ధ క్షేత్రం సారనాథ్ యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చేరింది. దీంతో భారత్‌లోని ప్రపంచ వారసత్వ ప్రదేశాల సంఖ్య 45కు చేరింది. బుద్ధుడు తొలిసారిగా ధర్మ బోధన చేసిన పవిత్ర స్థలంగా సారనాథ్‌కు ప్రత్యేక





చారిత్రక ప్రాధాన్యం ఉంది.

**3. సంస్కృతి పరిరక్షణలో సాంకేతికతకు ప్రాధాన్యం**


పురాతన గ్రంథాలు, ఆర్కైవ్స్, సంప్రదాయ కళారూపాలను సంరక్షించేందుకు కృత్రిమ





మేధస్సు వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించడంపై సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దృష్టి పెడుతోంది. భారత వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో టెక్నాలజీ కీలకంగా మారుతోంది.

## సెప్టెంబర్ 14న వినాయక చవితి.. గణనాథుడి ఆగమనానికి ఘన ఏర్పాట్లు!



ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 10 :

**మండపాల నిర్మాణం షురూ.. అలంకరణ పనుల్లో నిర్వాహకులు.. మార్కెట్లలో పెరిగిన సందడి**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంటోంది. ఈ ఏడాది సెప్టెంబర్ 14, సోమవారం వినాయక చవితి జరగనుండటంతో భక్తులు, గణేష్ ఉత్సవ కమిటీలుముందస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో గణేష్ మండపాల నిర్మాణం, విద్యుత్ అలంకరణలు, ప్రత్యేక సెట్టింగుల ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయి. వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. చిన్న విగ్రహాల నుంచి భారీ విగ్రహాల వరకు వివిధ ఆకృతుల్లో గణనాథుడి విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. సంప్రదాయ రూపాలతో పాటు సామాజిక సందేశాలను ప్రతిబింబించే విగ్రహాలు, మండపాలను ఏర్పాటు చేసేందుకు యువత ప్రత్యేక ఆసక్తి చూపుతోంది.

పండుగ నేపథ్యంలో మార్కెట్లలో సందడి పెరిగింది. పూలు, పూజా సామగ్రి, పండ్లు,



అలంకరణ వస్తువులు, విద్యుత్ దీపాలు, తోరణాలు తదితరాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. వినాయకుడికి ఎంతో ఇష్టమైన మోదకాలు, ఉండ్రాళ్లు, కుడుములు తదితర ప్రసాదాల తయారీకి కూడా ప్రజలు సిద్ధమవుతున్నారు.

**పర్యావరణహిత వినాయకుడి వైపు ప్రజల మొగ్గు**

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని



పర్యావరణవేత్తలు, అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి వనరులకు నష్టం కలగకుండా సహజ రంగులతో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించాలని కోరుతున్నారు. నిమజ్జన సమయంలో కూడా ప్రభుత్వ నిబంధనలు, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచిస్తున్నారు.

**భక్తి కార్యక్రమాలకు ప్రత్యేక ఏర్పాట్లు**

వినాయక చవితి నుంచి గణేష్ నవరాత్రుల వరకు పలు మండపాల్లో ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో పిల్లలు, యువత కోసం ప్రత్యేక సాంస్కృతిక



కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

పండుగ సందర్భంగా భక్తుల రద్దీ దృష్ట్యా మండపాల వద్ద భద్రతా చర్యలు, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ భద్రతపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంది. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకునిర్వహించాలని అధికారులు సూచిస్తున్నారు.

గణనాథుడి ఆగమనంతో గ్రామాలు, పట్టణాలు భక్తి శ్రద్ధలతో కళకళలాడనున్నాయి. “గణపతి బప్పా మోరియా” నినాదాలతో పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారు. అనంత చతుర్దశి సందర్భంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనుండటంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లను కూడా అధికారులు ముందుగానే చేపట్టనున్నారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136